Follow: @ANNTELUGU

ANN తెలుగు

21-05-2025

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 168 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## బ్యూటీ విత్ ఎ పర్పస్..

**మిస్ వరల్డ్ హెడ్ టు హెడ్ ఛాలెంజ్ స్టార్ట్**

పోటీదారులను రెండు బృందాలుగా విభజన

తుది దశకు చేరుకున్న అందాల పోటీలు

విద్య, పర్యావరణ సంరక్షణ, మానసిక ఆరోగ్యం, మాదక ద్రవ్య వ్యతిరేక విద్య, భాషా సంరక్షణ అంశాలపై ప్రాజెక్ట్

వివరాలు 2లో

**టాప్ న్యూస్**

## రూల్స్ బ్రేక్ చేస్తే చర్యలు తప్పవు



- అధికారులు దిగజారుడు చర్యలు మానుకోవాలి
- సీఎం రేవంత్ కాళ్లు మొక్కిన ఐఏఎస్ శరత్‌పై ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం
- అధికారులందరికీ సీఎస్ రామకృష్ణారావు వార్నింగ్

02

## అందాల భామల వెనుక సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్న మంత్రులు



- వారి కోసం కోట్లల్లో ఖర్చు పెట్టేది సొల్లు కార్చుకోవడానికా?
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు
- దేశానికి ట్రంప్ డీ ఫ్యాక్టో ప్రధాని అంటూ విమర్శలు
- టెర్రరిస్టులను అడ్డం పెట్టుకొని మోడీ రాజకీయం చేస్తున్నారని వ్యాఖ్య

03

## నోటీసులిస్తే తప్పేముంది?



- వారికి సంబంధం లేకుండానే తప్పిదాలు జరిగాయా?
- తప్పు ఎవరు చేసినా జైలుకు వెళ్లాల్సిందే
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కీలక వ్యాఖ్యలు

03



## మూడేళ్లలో ఎస్ఎల్బీసీ పూర్తి చేస్తాం

- నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తా
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- మహిళా సంఘాలకు రూ. 350 కోట్ల బ్యాంకు రుణాలిచ్చాం
- జూన్2 నుంచి ఆర్వైవీ మంజూరు పత్రాలు అందజేస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

వివరాలు 2లో





## పరిగిలో ఘోర రోడ్డు ప్రమాదం

లారీని ఢీకొన్న పెళ్లి బస్సు

నలుగురు మృతి

వివరాలు 2లో



## దిగొచ్చిన మెట్రో

- టికెట్ల రేట్లపై వెనక్కి తగ్గిన సంస్థ
- పెంచిన ఛార్జీల్లో 10 శాతం తగ్గిస్తూ నిర్ణయం
- ఈనెల 24 నుంచి వర్తించనున్న 10 శాతం డిస్కౌంట్
- ప్రయాణికులు, ప్రజా సంఘాల నుంచి వ్యతిరేకతతో పునరాలోచన

వివరాలు 3లో

## ఇద్దరికీ వర్తింపు!

- దివ్యాంగుల పెళ్లి ప్రోత్సాహకాల్లో మార్పు
- గతంలో జంటలో ఒక్కరు దివ్యాంగులుంటేనే వర్తింపు
- ఇకపై ఇద్దరు దివ్యాంగులున్నా వివాహ ప్రోత్సాహం
- జీవో జారీ చేసిన దివ్యాంగుల సంక్షేమ శాఖ

వివరాలు 3లో



## కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్

- రాజకీయ కక్షతోనే కేసీఆర్‌కు నోటీసులు
- తప్పకుండా నిజాలన్నీ బయటకు వస్తాయి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ట్వీట్

వివరాలు 2లో

## కేసీఆర్‌తో హరీష్ రావు భేటీ

- కాళేశ్వరం నోటీసుల నేపథ్యంలో కీలక చర్చ
- పదిహేను నిమిషాల పాటు ఏకాంతంగా చర్చలు

వివరాలు 2లో





# కేసీఆర్‌కు షాక్

## జూన్ 5న విచారణకు రావాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీస్

కాళేశ్వరం అక్రమాలపై విచారణలో సంచలన పరిణామం

6న హరీష్ రావు, 9న ఈటలను విచారణకు పిలిచిన కమిషన్

కమిషన్ కార్యాలయంలో విచారణ ఉంటుందని స్పష్టం

వివరాలు 2లో

## రూపాయి ఖర్చు లేకుండా భూ సమస్యలు సాల్వ్

### దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం

**జూన్ 2 నాటికి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి**

ప్రతి రైతుకు భరోసా కల్పించాలని ఎంతో శ్రమించాం

నాలుగు గోడల మధ్య ధరణి చట్టం తయారు చేశారు

ప్రజల అభిప్రాయాలు తెలుసుకొనే భూ భారతి తీసుకొచ్చాం:మంత్రి పొంగులేటి

పేదవారిని ఇబ్బంది పెట్టొద్దు: మంత్రి శ్రీధర్ బాబు

ముప్పిరితోటలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రులు



**పెద్దపల్లి, మహా:** భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పెద్దలు స్వార్థపూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి తయారు చేసిందని విమర్శించారు. దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామన్నారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు.

మిగతా 2లో

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సమీక్ష

**ఎమ్మెల్యేలతో విడివిడిగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, మహా:** సీఎం రేవంత్ రెడ్డి తో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎమ్మెల్యే ల సమీక్ష సమావేశం మంగళవారం రాత్రి దాకా జరిగింది. పార్లమెంట్ పరిధిలోని నలుగురు ఎమ్మెల్యేలతో విడివిడిగా సీఎం రేవంత్ సమావేశమయ్యారు. సీఎంతో భేటీ అయిన వారిలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఉన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న నేపథ్యంలో సీఎంతో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ భేటీ కాలేకపోయారు. నియోజకవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యేలతో విడివిడిగా సీఎం మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కొన్ని ప్రణాళిక లను సీఎం ముందు ఎమ్మెల్యేలు ఉంచారు. ఎమ్మెల్యేల కోరికలను ఖచ్చితంగా నెరవేరుస్తారని సీఎం హామీనివ్వగా, నిత్యం ప్రజల్లో ఉండాలని.. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూడాలని ఎమ్మెల్యేల కోసం సీఎం సూచించారు. ఏ అవసరం ఉన్న నియోజకవర్గ అభివృద్ధి కోసం తనను కలవాలని సీఎం సూచించారు.

## ఓటమికి కేరాఫ్ అడ్రస్.. జీవన్ రెడ్డి!

వివరాలు 3లో

# దిగొచ్చిన మెట్రో

## టికెట్ల రేట్లపై వెనక్కి తగ్గిన సంస్థ

పెంచిన ఛార్జీల్లో 10 శాతం తగ్గిస్తూ నిర్ణయం

ఈనెల 24 నుంచి వర్తించనున్న 10 శాతం డిస్కౌంట్

ప్రయాణికులు, ప్రజా సంఘాల నుంచి వ్యతిరేకతతో పునరాలోచన



**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం టికెట్ల రేట్ల పెంపుపై మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల పెంచిన మెట్రో ఛార్జీలను సవరించింది. పెంచిన ఛార్జీలను 10 శాతం తగ్గిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. తగ్గిన మెట్రో ఛార్జీలు మే 24 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. ప్రభుత్వం కూడా పెరిగిన మెట్రో ఛార్జీల విషయంలో ఆలోచించాలని ఎల్ అండ్ టీ సంస్థను కోరింది. ఇటీవల కనీస ఛార్జీలను రూ.10 నుంచి రూ.12లకు, గరిష్ట ఛార్జీ రూ.60 నుంచి రూ.75కు పెంచుతున్నట్లు మెట్రో రైల్ సంస్థ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే మెట్రో ప్రయాణికులపై భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఛార్జీల తగ్గింపు నిర్ణయం తీసుకున్నామని ఎల్‌అండ్‌టీ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రోలో ప్రయాణిస్తున్న అల్పాదాయ ప్రజలపై భారం పడకూడదని పెంచిన ఛార్జీలపై 10 శాతం తగ్గించినట్లు చెప్పారు.

**వ్యతిరేకత..**

హైదరాబాద్ మెట్రో ఇటీవల ఛార్జీలు పెంచింది. పెంచిన ఛార్జీలు మే 17 నుంచి అమల్లోకి వచ్చింది. కనీస టికెట్ ఛార్జీలు రూ.10 నుంచి రూ.12లకు, గరిష్ట ఛార్జీ రూ.60 నుంచి 75కు మెట్రో యాజమాన్యం పెంచింది. నిత్యం హైదరాబాద్ మెట్రో ద్వారా దాదాపు 5 నుంచి ఐదున్నర లక్షల మంది ప్రయాణికులు వారి వారి గమ్యస్థానాలకు చేరుతూ ఉంటారు. దాంతో పెరిగిన ఛార్జీలు ప్రయాణికులపై అదనపు భారం పడినట్లైంది. ఛార్జీల పెంపుపై ప్రయాణికులు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎల్ అండ్ టీ సంస్థ పెరిగిన ఛార్జీలపై పునరాలోచన చేసి.. పెంచిన ఛార్జీలపై పది శాతం రాయితీ ప్రకటించింది. మెట్రో సంస్థ నిర్ణయంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక కొత్తగా సవరించిన ఛార్జీలపై 10 శాతం డిస్కౌంట్ అందించనున్నట్లు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ లిమిటెడ్ తెలియజేసింది. మొత్తం మూడు మెట్రో కారిడార్లలో అన్ని ఛార్జీల్లో మే 24 నుంచి ఈ డిస్కౌంట్ అమల్లోకి వస్తుంది.

**సవరించక తప్పలేదు..**

"బాధ్యతాయుతమైన పట్టణ ప్రాంత ట్రాన్సిట్ ఆపరేటరుగా, హైదరాబాద్ వాసులకు సమర్ధవంతమైన, అందుబాటు స్థాయిలో మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించేందుకు మెట్రో రైల్ కట్టుబడి ఉంది. మెట్రో కార్యకలాపాలను నిలకడగా కొనసాగించేందుకు ఛార్జీలను సవరించక తప్పలేదు" ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి

# ఓటమికి కేరాఫ్ అడ్రస్.. జీవన్ రెడ్డి!

- కాంగ్రెస్‌లో ఇప్పటికే 8 సార్లు ఓడిపోయిండు
- సహనం కోల్పోయి మాట్లాడితే ఎవరూ ఒప్పకోరు
- ఏం చేయలేదనే మిమ్మల్ని ప్రజలు గెలిపించలే
- మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఎమ్మెల్యే సంజయ్ కౌంటర్



**జగిత్యాల, మహా:** ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీనో తెలియదు?.. ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీనో నాకు తెలియదు?.. జగిత్యాలలో కలిసి పని చేయడానికి సంజయ్ ఎవరు? అని మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ఆయన చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే సంజయ్ కౌంటర్ ఇచ్చారు. గాంధీభవన్‌లో కూర్చొని ఇండిపెండెంట్ అంటున్నారని ఎద్దేవా చేశారు. తన విషయంలో జీవన్ రెడ్డి పూర్తిగా సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని కామెంట్ చేశారు. తాను ఇండిపెండెంట్‌ను కాదని, సేవ చేసే కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చానని అంటూ తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచి జగిత్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న.. గాంధీభవన్‌లో కూర్చొని జీవన్ రెడ్డి నన్ను ఇండిపెండెంట్ అంటున్నాడు. కాంగ్రెస్ పార్టీలో అత్యధికంగా ఓటమి పాలైనది జీవన్ రెడ్డి. ఐదుసార్లు ఎమ్మెల్యేగా.. మూడు సార్లు ఎంపీగా ఓడిపోయారు. ఆయన ఏం చేయలేదనే ప్రజలు గెలిపించలేదు.' అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కామెంట్స్ చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన ఆయన జగిత్యాలలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జగిత్యాలలో డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. భూస్వాములు అని సంబోధిస్తున్నారని, తాము ఏ అరాచకాలు చేయలేదన్నారు. తాము ఊరు విడిచి వెళ్లలేదని, మీడియా ముఖంగా శ్రీనన్న కొడుకు బీజేపీ అభ్యర్థి అరవింద్‌కు ఓటు వేయాలని జీవన్ రెడ్డి చెప్పలేదా..? అంటూ ప్రశ్నించారు. ఎవరు ఏ అభివృద్ధి చేశారో జగిత్యాల ప్రజలు చూసే జీవన్ రెడ్డిని ఓడగొట్టారు.. నన్ను గెలిపించారు.. జీవన్ రెడ్డి అనుచరులు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను అలాంటివి సహించనని, సహనం కోల్పోయి జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు.. ప్రజలు ఒప్పుకోరని మండిపడ్డారు. జీవన్ రెడ్డి రాష్ట్ర, దేశ అభివృద్ధికి సలహాలు ఇవ్వండని, మీరు హుందాతనం కోల్పోవద్దని ఎమ్మెల్యే సంజయ్ కామెంట్స్ చేశారు.

## అందాల భామల వెనుక సొల్లు కార్చుకుంటూ

# తిరుగుతున్న మంత్రులు

### వారి కోసం కోట్లల్లో ఖర్చు పెట్టేది సొల్లు కార్చుకోవడానికా?

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు

దేశానికి ట్రంప్ డీ ఫ్యాక్టో ప్రధాని అంటూ విమర్శలు

టెర్రరిస్టులను అడ్డం పెట్టుకొని మోడీ రాజకీయం చేస్తున్నారని వ్యాఖ్య



**మహా:** హైదరాబాద్ నగరం అంతా అందాల భామల చుట్టే తిరుగుతున్నదని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. రాష్ట్ర మంత్రులంతా అందాల భామల వెనుక సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ కార్యదర్శి సాంబశివ రావుతో కలసి విలేకరులతో మాట్లాడుతూ.. భామల కోసం కోట్లల్లో ఖర్చుపెట్టేది సొల్లు కార్చుకోవడానికా అని ప్రశ్నించారు. ఇష్టం ఉన్నా లేకున్నా దేశ ప్రధాని మోదీనే అని.. కానీ ఆయన ప్రధానిలా ప్రవర్తించడం లేదని విమర్శించారు. దేశానికి ట్రంప్ డీ ఫ్యాక్టో ప్రధానిగా, మోదీ డీ యాక్టివ్ ప్రధానిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మోదీ డీయాక్టివ్ ప్రధానిగా ఉండటం దురదృష్టకరమని చెప్పారు. దేశానికి ప్రధానికి మోదీయా లేక ట్రంప్ అని ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. తల్లి దండ్రులు కష్టపడి మంచి భవిష్యత్ కోసం పిల్లలను విదేశాలకు పంపిస్తున్నారని, వారు అక్కడి నుంచి పంపించే డబ్బుపైనా 5 శాతం టాక్స్ పేరుతో దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై అమెరికా పైశాచికానందం పొందుతుందని విమర్శించారు. అమెరికా విధానాన్ని మోదీ ఎందుకు వ్యతిరేకించడం లేదన్నారు. ట్రంప్ యుద్ధం ఆపమంటే ఆపుతారు, కానీ అమెరికా ఆడుతున్న దోపిడి పైశాచికత్వాన్ని ఎందుకు అడ్డుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. టెర్రరిస్టులను అడ్డం పెట్టుకొని మోదీ సొంత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టెర్రరిస్టులకు వ్యతిరేకంగా దేశం మొత్తం మద్దతు తెలిపితే.. మోదీ మాత్రం ట్రంప్‌కు జై కొట్టి, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారన్నారు.



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..!!

- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..

**తుంగతుర్తి ,మే 20,మహా :** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం జిల్లా పరిధిలోని నూతనకల్,తుంగతుర్తి, మద్దిరాల మండలం పోలుమళ్ళ, రామచంద్రపురం, జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి,తిమ్మాపురం 2,సూర్యాపేట మండలం ఎర్కారం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యంలో తాలు, గడ్డి లేకుండా తూర్పలా పోస్తేనే ధాన్యం నాణ్యతగా ఉంటాయని అన్నారు. ఆకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని కాంటా వేయగానే వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలని తెలిపారు.లారీలను సర్దుబాటు చేస్తామని అలాగే మీకు అందుబాటులో ఉన్న లారీలను సర్దుబాటు చేసుకోవాలని సాధ్యమైనంత తొందరగా కేంద్రాలలో ఉన్న మొత్తం ధాన్యం కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలను ముసివేయాలని సూచించారు. రైతులతో మాట్లాడుతూ రెండు మూడు రోజులలో అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని రైతులకి భరోసానిచ్చారు. ఆయా కేంద్రాలలో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారు ఇంకా ఎన్ని లోడ్లకి సరిపోను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి...!!

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి...



**మిర్యాలగూడ , మే 20 మహా :** గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్రం పిలుపుమేరకు మంగళవారం మండలంలోని తుంగపాడు గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అందులో భాగంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు తగ్గిస్తూ వస్తుందని చెప్పారు. దాని ఫలితంగా వ్యవసాయ కార్మికులకు, కూలీలకు ఉపాధి తగ్గుతుందన్నారు. ఈ పథకం కాపాడుకోవడం వల్ల గ్రామీణ పేదలకు ఎంతో ఉపాధి దొరుకుతుందని దీనికోసం బలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద 365 రోజులు పని కల్పించాలని, రోజు కూలి కనీసం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో టెంట్, మంచినీరు, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలన్నారు. కుటుంబంలో అందరికీ ఉపాధి పని కల్పించి ఆదుకోవాలన్నారు. పథకం నిర్వీర్యం కాకుండా బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రెట్లు పెంచాలన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఉపాధి హామీ కూలీలు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటరెడ్డి, కందుకూరి రమేష్, శరాబురెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

## ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ 11వ ర్యాంక్ సాధించిన మిర్యాలగూడ వాసి...!!




**మిర్యాలగూడ,మే,20 మహా :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్) పరీక్షల నేడు ప్రకటించిన ఫలితాల్లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన చాడ నిఖిల్ రెడ్డి 11వ ర్యాంకు సాధించారు. మిర్యాలగూడ పట్టణం వాసవీ కాలనీలో నివసించే చాడ శ్రీనివాస్ రెడ్డి, సునందలు తనయుడు నిఖిల్. 9, 10తరగతులు మిర్యాలగూడలో అభ్యసించి 2012లో పదో తరగతిలో ఏపీలోని గూడవల్లి కేకేఆర్ గౌతం స్కూల్లో, 2014లో చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, 2018లో న్యూ డిల్లీ ఐఐటిలో చదివి 91 ర్యాంకు సాధించారు. కొన్నాళ్ళు సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసిన అప్పటి నుండి సివిల్స్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యాడు. ఇటీవల యుపిఎస్సీ నిర్వహించిన సివిల్స్ పరీక్షలలో ఇండియన్ ఫారెస్టు సర్వీస్ 11వ ర్యాంకు సాధించాడు. నిఖిల్ తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. తండ్రి శ్రీనివాస్ రెడ్డి వేములపల్లి మండలం శెట్టిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు, అదేవిధంగా తల్లి సునంద మిర్యాలగూడ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా, అక్క నల్లగొండ ఆర్ అండ్ బి డివిజన్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. ఐఎఫ్ఎస్ లో 11వ ర్యాంకు సాధించడం పట్ల ఆనందం, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా ఆస్పత్రి సీజ్..!!

### ఆస్పత్రి నిర్లక్ష్యం వ్యక్తి మృతి.. షోకాజ్ నోటీసులు ఇచ్చిన మారని ఆసుపత్రి తీరు..

**సూర్యాపేట,మే 20 మహా:** సూర్యాపేట లోని శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి పై వస్తున్న నిర్లక్ష్యపు అవకతవకలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి షోకాజ్ నోటీసులు జరిచేశారు.. అయినా మార్పు అధికారుల పర్యవేక్షణ ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వైద్యం నిర్వహించి ఒక వ్యక్తి మరణించాడు... ఈ నేపథ్యంలో ఈ విషయమై జిల్లా ఉన్నంత అధికారుల ఆదేశాంతో ... జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం మంగళవారం జిల్లా ఆసుపత్రిని సీజ్ చేశారు .. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యా శాఖ అధికారి డాక్టర్, కోటా చలం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జయ మనోహర,పి ఓ ఎన్ హెచ్, అనితా రాణి, సూపర్డెంట్ శ్రీనివాస్, ఇన్చార్జి డెమో మనోహర రాణి తదితర వైద్య బృందం పాల్గొన్నారు.



# నోటీసులిస్తే తప్పేముంది?

- వారికి సంబంధం లేకుండానే తప్పిదాలు జరిగాయా?
- తప్పు ఎవరు చేసినా జైలుకు వెళ్లాల్సిందే
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, మహా: తప్పు ఎవరు చేసినా జైలుకు వెళ్లాల్సిందేనని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు జైలుకు వెళ్లే అర్హత ఉన్నదని కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో అద్దంకి దయాకర్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన గాంధీభవన్‌లో మాట్లాడుతూ.. ఆ ముగ్గురు నేతలకు నోటీసులు ఇస్తే తప్పెమున్నదని ప్రశ్నించారు. అప్పటి సీఎం, ఆర్థిక, ఇరిగేషన్ మంత్రులకు సంబంధం లేకుండానే ఇలాంటి తప్పిదాలు జరిగాయా? అంటూ నిలదీశారు. ఆ ప్రాజెక్టుకు గుడ్డిగా అనుమతులు ఎలా ఇస్తారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించిన మూడేళ్లలోనే ఒక్క పిల్లర్ పోతే ఏమవుతుందని కేసీఆర్ మాట్లాడుతున్నారని, అయితే నాగార్జున సాగర్, శ్రీశైలంలో ఎందుకు పిల్లర్లు కుంగలేదని మండిపడ్డారు. తప్పు చేసినోళ్లకు శిక్ష పడాల్సిందేనని, బీజేపీలోకి వెళ్తే కేసు నుంచి తప్పించుకోవచ్చని ఈటల రాజేందర్ ముందుగానే జాగ్రత్త పడ్డారని ఆరోపించారు. అయితే ఇప్పుడు పరిస్థితి ఉండదని, విచారణకు కచ్చితంగా హాజరు కావాల్సిందేనని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

# పెరిగిన జీతాలేవీ?

## అంగన్వాడీల జీతాలు తగ్గించడం సమంజసమా?

**జీతాలను రూ. 13,650 నుంచి 7,800కి తగ్గిస్తారా?**

**మూడు నెలలే పెంచిన జీతం ఇచ్చి.. ఇప్పడెందుకు ఇవ్వరు?**

**జీతాలు తగ్గించే సంప్రదాయానికి కాంగ్రెస్ తెరలేపింది**

**పూర్తి జీతాలను మినీ అంగన్వాడీలకు చెల్లించాలి**

**గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న మహిళల కడుపు కొట్టొద్దు**

**సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ**




**హైదరాబాద్, మహా:** మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేపించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నాడని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు.

**అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ..**

'2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచేయించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది. బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో! అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసం?. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి మరీ మహిళలను మోసం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మోసం, రాష్ట్రంలో ప్రతి మహిళకు 2,500 రూపాయలు ఇస్తామని మోసం, మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తానని మోసం, లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని మోసం, కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని మోసం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తానని మోసం, అంగన్వాడీలకు 18,000 నెలసరి జీతం పెంచుతామని మోసం, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలను చేస్తామని మోసం. ఇలా కాంగ్రెస్ మహిళలకు చేసిన మోసాల లిస్ట్ రాస్తే చాంతాడంత అవుతుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తాను విడుదల చేసిన జీవోను గౌరవించి జనవరి 2024 నుంచి మినీ అంగన్వాడీలకు పెంచిన జీతం చెల్లించాలి. ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న జీతాలను పూర్తి స్థాయిలో 3,989 మంది మినీ అంగన్వాడీలకు చెల్లించాలి. మినీ అంగన్వాడీ నుండి అంగన్వాడీ కేంద్రాలుగా మారిన చోట హెల్పర్లను వెంటనే నియమించాలి. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే అందరికీ జీతాలుచెల్లించాలి. మినీ అంగన్వాడీల ఆవేదనను అర్థం చేసుకుని సత్వరమే వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.' అని లేఖలో పేర్కొన్నారు.

# ఇద్దరికీ వర్తింపు!

## దివ్యాంగుల పెళ్లి ప్రోత్సాహకాల్లో మార్పు

- గతంలో జంటలో ఒక్కరు దివ్యాంగులుంటేనే వర్తింపు
- ఇకపై ఇద్దరు దివ్యాంగులున్నా వివాహ ప్రోత్సాహం
- జీవో జారీ చేసిన దివ్యాంగుల సంక్షేమ శాఖ




**హైదరాబాద్, మహా:**

రాష్ట్రంలోని దివ్యాంగులకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. దశాబ్దాల సమస్యకు ముగింపు పలుకుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. మంత్రి సీతక్క చొరవతో దివ్యాంగులకు వివాహ ప్రోత్సాహం అందనుంది. పెళ్లి చేసుకున్న జంటలో ఒక్కరు దివ్యాంగులుంటేనే.. గతంలో లక్ష రూపాయలు వివాహ ప్రోత్సాహం అందేది. ఇద్దరు దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే.. వివాహ ప్రోత్సాహ పథకం వర్తించ లేదు. ఈ సమస్యను గుర్తించి మహిళా శిశు, వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపారు.

**ఉండాల్సిన అర్హతలు..**

దివ్యాంగుల సమస్యకు పరిష్కారం చూపుతూ జీవో జారీ అయ్యేలా చేశారు. ఇక నుంచి ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకున్నా.. ప్రోత్సాహం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్ష రూపాయల ఆర్థిక సహాయం వర్తింప చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఆదేశాలు జారీ చేశారు. వధూవరులు ఇద్దరూ దివ్యాంగులై ఉండాలి. వారికి ప్రభుత్వం జారీ చేసిన దివ్యాంగుల ధృవీకరణ పత్రం ఉండాలి. వధువుకు కనీసం 18 సంవత్సరాలు, వరుడికి కనీసం 21 సంవత్సరాలు నిండి ఉండాలి. ఇది తెలంగాణ రాష్ట్రానికి చెందిన దివ్యాంగులకు మాత్రమే వర్తిస్తుంది. దివ్యాంగులు వివాహం చేసుకోవడానికి ప్రోత్సాహం అందించడం ద్వారా.. వారి జీవితాల్లో వెలుగు నింపడం.

మహా
తెలుగు దినపత్రిక



మహా పత్రిక చదవండి

# బహుమతులు గెలవండి



Mahaadaily.com

## ప్రతీ శనివారం

# బంపర్ డ్రా

మహా డైలీ
Scan to Read

## మహా పాఠకులకు

# పట్టాభిషేకం



మీరు చేయాల్సిందల్లా మహా పత్రికలో ఈ రోజు మీకు నచ్చిన వార్తను
స్క్రీన్ షాట్ తీసి 7436939999 కు మీ వివరాలతో పంపండి
విజేతల వివరాలను పత్రికలో ప్రచురించడంతో పాటు
బహుమతులు అందజేస్తాం



ప్రతి రోజూ ప్రత్యేక కథనాలు
మహిళల కోసం మహారాణి, యంగ్, ఎడ్యుకేషన్
మహా సినిమా, అంతర్జాతీయ వార్తలు,
కొత్త కోణాలు

కోటి మంది వీక్షించే ఛానల్ https://epaper.mahaadaily.com/

# మూడేళ్లలో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు పూర్తి..!!

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ ,మే 20 మహా:** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని, ఇందులో భాగంగానే కోటీశ్వరులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించడం జరుగుతున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం జి .ఎడవెల్లి గ్రామ చెరువుకు సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న మరమ్మతు పనులను ప్రారంభించారు. జిల్లా రైతాంగం ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు, రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా జి.యడవల్లి చెరువు తూము, ఇతర పనుల మరమ్మతుకు గాను కోటి రూపాయలను డీఎంఎఫ్టీ ద్వారా మంజూరు చేయడమే కాకుండా, బుధవారం నుండి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 4000 కోట్ల రూపాయల వ్యయంతో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు చేపట్టడం జరిగిందని, అయితే అటువైపు నుండి సొరంగం కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయినప్పటికీ తిరిగి పనులను ప్రారంభించి మూడు ఏళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని చెప్పారు. ఎడవల్లి గ్రామంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో 80 మందికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగిందని చెప్పారు. దీనితోపాటు, 5 కోట్ల రూపాయలతో బీటీ రోడ్లు, 30 లక్షలతో డ్రైనేజీ మంజూరు చేశామని తెలిపారు. ఎడవల్లి చెరువు మరమ్మతు పనులను నాణ్యతగా చేపట్టాలని, నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కనగల్ ఆస్పత్రిలో గ్లూకోమా కంటి పరీక్షలకై అధునాతన యంత్రం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఆస్పత్రి మాదిరిగా కనగల్ ఆసుపత్రిని తీర్చిదిద్దడం జరిగిందని వెల్లడించారు. కనగల్ మండల మహిళా సమాఖ్య సభ్యులకు అయిటిపాములలో లాగే సోలార్ విద్యుత్ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏవైనా సమస్యలు ఉంటే మండల ప్రజలు తన దృష్టికి రావాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఉదయ సముద్రం, బ్రాహ్మణవెల్లేముల తదితర ప్రాజెక్టుల ద్వారా నీరు వృథా కాకుండా ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్‌తో పాటు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి నీటి సద్వినియోగానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎడవల్లి చెరువు తూము గండి వల్ల నీరు వృథా అవుతున్నదని తెలుసుకొని ఆ చెరువు పనుల మరమ్మతుకు మంత్రి ఆదేశాలతో నిధులు మంజూరు చేయడం జరిగిందని, వచ్చే వానకాలం నాటికి మరమ్మతులను పూర్తి చేసి రైతులకు చెరువు నుంచి పూర్తి స్థాయిలో నీరు పొందే విధంగా చర్యలు తీసుకుంటామని, అధికారులు నిర్దేశించిన సమయంలో నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. 30 లక్షలతో ఎడవల్లి గ్రామానికి డ్రైనేజీని మంజూరు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. గ్రామ పెద్ద, నాయకులు అనంతరెడ్డి మాట్లాడుతూ ఎడవల్లి చెరువు గండిని పూడ్చేందుకు అడిగిన వెంటనే కోటి రూపాయలు మంజూరు చేయడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. దొరేపల్లి వరకు నిర్మిస్తున్న రోడ్డులో భాగంగా మిగిలిపోయిన పనులను, అలాగే లక్ష్మీదేవిగూడెం వరకు నిర్మించే రోడ్డు బ్యాలెన్స్ పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు... ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ పద్మ, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# బ్యాటరీ పేలి వాహనాల షెడ్డు ధ్వంసం..!

## 6 వాహనాలు అగ్నికి ఆహుతి



**షాద్ నగర, మహా:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని జాతీయ రహదారి రోడ్డులో ఉన్న "ధన గ్యారేజ్" ఆకస్మాత్తుగా మంటలు చెలరేగి 6 కార్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. తెల్లవారుజామున నాలుగున్నర గంటల సమయంలో ధన గ్యారేజ్ లో నిలిపి ఉన్న ఓ ఇండికా బ్యాటరీ పేలింది. పక్కనే ఉన్న వాహనాలకు ఈ మంటలు అంటుకోవడంతో ఆరు వాహనాలు కాలిపోయాయి. ఒక 18 మోడల్ షిఫ్ట్ డిజైర్ వాహనం కాలి బూడిద అయ్యింది. అదేవిధంగా ఆల్టో, జీతో గూడ్స్ వెహికల్, ఇండికా, రెండు హుండాయ్ ఎక్సెంట్ కార్లు మంటలకు ధ్వంసం అయ్యాయని స్థానికులు పేర్కొంటున్నారు. సంఘటన జరిగిన సమయంలో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. అప్పటికే ఆరు వాహనాలు దగ్ధం అయ్యాయి. దాదాపు 15 నుండి 20 లక్షల వరకు నష్టం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.


# దేవరకొండ మున్సిపాలిటీలో ఇప్పటికి వారిదే హవా...!

### కాలపరిమితి ముగిసిన మున్సిపాలిటీని విడువని మాజీ కౌన్సిలర్లు
### కౌన్సిలర్లు కు ఇక్కడేం పని అంటున్న ప్రజలు

**దేవరకొండ,మే 20 మహా :** నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీ లో రోజు రోజుకు గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి... మున్సిపల్ కమిషనర్ ఉన్న కొందరు మాజీ కౌన్సిలర్లు మున్సిపాలిటీ కార్యాలయని అడ్డగా చేసుకుని హవ్వా నడిపించుకుంటూన్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి... వార్డు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళే ప్రజలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూమా దృష్టికి తీసుకు రావలంటూ హుకుం జారీ చేస్తున్నారంటా.... ఇదిలా ఉంటే...కాల పరిమితి చెల్లిపోయిన కౌన్సిలర్లు మున్సిపాలిటీ కార్యాలయంలో ఎందుకు ఉన్నారు..? ఇక్కడెం పని అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు.. మున్సిపాలిటీ లో పని చేసే సిబ్బంది కూడా ఈ తెల్ల చొక్క లీడర్లే చెప్పిందే వినాలంటా.. ప్రజల కోసం ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయాలల్లో రాజకీయ నాయకులు జేబులు నింపేందుకు ఉపయోగపడుతుందంటూ ప్రజలు విమర్శిస్తున్నారు.

# అమ్మవారికి 250 గ్రాముల వెండిని సమర్పించిన దాతలు

## కృతజ్ఞతలు తెలిపిన ఆలయ అధ్యక్షులు తోట బాబన్న



**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఎంతో మహిమగల మెట్లబావి శ్రీ ధన మైసమ్మ అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన తోపాటు శోభయాత్ర జూన్ 1వ తేదీ ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ అధ్యక్షులు తోట బాబన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి వెండి హస్తాల తయారీ నిమిత్తమై పలువురు ప్రముఖులు ఇదివరకే వెండిని బహుకరించడం జరిగిందని ఈ నేపథ్యంలోనే మంగళవారం అమ్మవారి భక్తులైన పరుపాటి యాదలక్ష్మి కుమారుడు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, రోజా 100 గ్రాములు, అయ్యగారు కాపు వెంకటేశ్వర్లు మాధవి దంపతులు 100 గ్రాముల తో పాటు, కోరబోయిన రాంప్రసాద్ కోమల, సాయి తేజ కీర్తి, వేణుగోపాల్ 50 గ్రాముల వెండిని సమర్పించారు. వెండి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కానుకలు సమర్పించిన భక్తులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ అధ్యక్షులు తోట బాబన్న కోరుకున్నారు. ముఖ్యంగా జూన్ 1న ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సీఐటీయూ మండల నాయకులు జె సామెల్



**రాజేంద్రనగర్, మహా:** జూన్ 9న జరగబోయే సార్వత్రిక సమ్మెలో భాగంగా మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు శంషాబాద్ మండల నాయకుడు జె సామెల్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఏపూరి పవన్ కుమార్ శంషాబాద్ మున్సిపాలిటీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ప్రవీణ్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్మిక సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ జూన్ 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. దేశంలో వివిధ కార్మిక సంఘాల సంయుక్తంగా ఏక కంఠంతో కార్మికులకు జరిగే అన్యాయంపై కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్ లను తెచ్చింది, వీటి ఉద్దేశం కార్మికులకు ఉన్నటువంటి కనీసం వేతనం అడగద్దు, ఈఎస్ఐ పిఎఫ్ లను రద్దు చేయవచ్చు, యూనియన్ పెట్టు పెట్టకుండా వేతన ఒప్పందాలు జరగకుండా ఉండేందుకు, ఈ విధంగా 44 రకాల చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ లను తెచ్చి భారత దేశంలో ఉన్నటువంటి వివిధ రకాల కంపెనీ కార్మికులకు ప్రభుత్వ రంగంలో పనిచేసే కార్మికులు గాని ఇతర సంస్థల కాంట్రాక్టు తదితర కార్మికులందరికీ అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల కక్ష సాధింపుగా ఎటువంటి కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తెచ్చి మతం పేరుతో హిందూ అనే ప్రచారం చేస్తూ దేశంలో ఉన్న పేద ప్రజల గోడు పట్టించుకోకుండా ఉన్నది ఇటువంటి దుర్మార్గమైన విధానాలను అవలంబిస్తే కార్మికులు ప్రజలు ఊరుకోరున్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక కోడులను రద్దు చేయాలి లేదంటే దేశంలో కార్మికులు ఉధృత పోరాటం చేస్తారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా నాయకులు జయేందర్, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి నాగేష్, మండల నాయకులు నర్సింగ్, రావు సత్తయ్య, గోపాల్, యాదమ్మ, ఇందిర, రావేలా సుజాత ,సునీత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల జాతరను జయప్రదం చేద్దాం!

### హైదరాబాద్ జలవిహార్ రజతోత్సవ సభకు తరలిరావాలి
### టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్



**నల్లగొండ,మే 20 మహా:** తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభకు జర్నలిస్టు సమాజం స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజె నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ కోరారు. టీజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం రోజు ఈనెల 31వ తేదీన 25 సంవత్సరాల సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా నుంచి జర్నలిస్టు సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు... సోమవారం నల్లగొండలో టీజేఎఫ్ రజతోత్సవాల సంబంధిత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2001 మే నెలలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజెఎఫ్ విర్భవించిందన్నారు... ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి రాష్ట్ర సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. టీజెఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా హైదరాబాద్ లోని జలవిహార్ లో 'జర్నలిస్టుల జాతర'ను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్ని రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవుతారన్నారు. హైదరాబాదులోని జలవిహార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టు సోదరులు కావాలని అన్నారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సార్ అధ్యక్షతన రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, యూనియన్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలింక గురుపాదం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి సల్వాది జానయ్య, నాయకులు కంది వేణు, శ్రీనివాస్, దండంపల్లి రవి కుమార్, ఉబ్బని సైదులు, ఓడపల్లి మధు, ముచ్చర్ల శ్రీనివాస్, పెద్దగోని మధు, మహేశ్వరపు రాంప్రసాద్, రెమిడాల మధు, పాలకూరి శేఖర్, జాజాల కృష్ణ, భాస్కర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అధ్యక్షుడికి ఆర్థిక సాయం అందజేత



**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 26వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జన్ను భాస్కర్ తీవ్ర అనారోగ్యంతో సంరక్ష సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ లోని ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కొండా దంపతులు వారి అనుచరుడు వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకుడైన గోపాల నవీన్ రాజ్ కు జన్ను భాస్కర్ ను కలుసుకొని అతనిని పరామర్శించి ఆర్థిక సాయం అందించాలని సూచించారు. ఇందుకు ఆయన సంరక్ష హాస్పిటల్ లో జన్ను భాస్కర్ ను పరామర్శించి కొండా దంపతుల పక్షాన 35000 ఆర్థిక సాయం అందజేశారు. నవీన్ వెంట టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, మడిపల్లి కృష్ణ, కోడం శివకృష్ణ, సంరక్ష హాస్పిటల్ డైరెక్టర్ పొలా నటరాజ్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తరశాల శ్రీధర్, సకినాల రజనీకాంత్, దామెర్ రాజ్ కమల్, కురిమళ్ళ సంపత్, జన్ను వివేక్, చిట్టిమల్ల శ్రీనివాస్, ,తోట వేణు, కత్తెరశాల వేణు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

## పురాతన కట్టడాలను పరిశీలించాలి: ఎంపీ ఈటల రాజేందర్



**రాజేంద్రనగర్, మహా:** చార్మినార్ గుల్జర్ హౌస్ ఘటన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు శివరాంపల్లిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం శ్రద్ధాంజలి సభ ఏర్పాటు చేశారు. ఈ శ్రద్ధాంజలి సభకు ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... అంబులెన్స్ ఫైర్ డిపార్ట్మెంట్ 24 గంటలు అందుబాటులో ఉంచి కావలసిన ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేయాలని ఈటల రాజేందర్ కోరారు. ఒకటే కుటుంబానికి చెందిన 17 మంది చనిపోవడం చాలా బాధాకరమన్నారు. గుల్జర్ హౌస్ షార్ట్ సర్క్యూట్ లో 17 మంది చనిపోవడం యావత్ సమాజాన్ని కలిచివేసింది. అగ్నిప్రమాదం ఏ సమయంలో జరిగింది, ఎన్ని గంటలకు ఫోన్ వెళ్ళింది, ఏ టైం కు రెస్క్యూ సిబ్బంది వచ్చారు అనే దానిపై ముఖ్యమంత్రి రాజకీయాలకు, వివక్షకు ఆస్కారం లేకుండా సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చార్మినార్, బేగంబజార్, ఓల్డ్ సిటీలో నిర్మాణాలు ఎప్పుడో కట్టారు ఇలాంటి ఘటనలు మళ్ళీ మళ్ళీ జరగకుండా ఉండాలంటే ఒక సమగ్రమైన ప్రణాళిక ఏర్పాటు చేయాలని కోరారు. ఒకటే కుటుంబంలో 17 మంది చనిపోవడం అనేది చాలా బాధాకరం. ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు వారి ఆత్మకు శాంతి కలగాలన్నారు.



# 846 కిలోల గంజాయిని దగ్ధం చేసిన పోలీసులు

**హన్మకొండ మహా;** తెలంగాణ యాంటీ నార్కోటిక్ విభాగం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 19 కేసుల్లో పోలీసులకు పట్టుబడిన సుమారు 4కోట్ల 28లక్షలు 27వేల రూపాయల విలువ గల 846 కిలోల 550 గ్రాముల గంజాయిని అమ్మవారి పేటలోని కాకతీయ మెడికల్ క్లీన్ సర్వీస్ లో డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తో పాటు అడిషనల్ డీసీపీ రవి,ఏసీపీ డేవిడ్ రాజు సమక్షంలో గంజాయిని దగ్ధం చేశారు.

# కలిసికట్టుగా పోరాడి హక్కులు సాధించుకోవాలి

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

### సంఘం బలోపేతానికి కృషి చేయాలి - మాజీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్
### టీ డబ్ల్యూ జె ఎఫ్ రాజేంద్రనగర్ నూతన కమిటీ ఎన్నిక



**రాజేంద్రనగర్, మహా:** రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. సత్యనారాయణ ఎం. సైదులు జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలన్నారు. శంషాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా యూనియన్ సీనియర్ నాయకులు గణేష్ , సురేష్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈనెల 12 వ తేదీన మరణించిన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు విక్రమ్ రావుకు నివాళులు అర్పించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జర్నలిస్టుల పరిస్థితి ఏమీ మారలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టుల పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు. హక్కులు సాధించుకోవడం కోసం యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని సూచించారు. సీనియర్ నాయకులు గణేష్, సురేష్, చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మరింత బలోపేతంగా ఎదగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ నిబద్ధత అంకితభావంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. మాజీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ యూనియన్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. సమస్యల సాధన కోసం కార్యచరణతో ముందుకు వెళ్లాలి. అక్రిడిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, విద్యలో రాయితీ, ఇళ్ల స్థలాలు సాధించడం కోసం పోరాటాలు తప్పనిసరిగా ఎంచుకోవాలన్నారు. ఉద్యమ బాట మన పందాగా భావించాలన్నారు. జిల్లా నూతన కమిటీ సభ్యులుగా బి. దేవేందర్, కే. సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ యూనియన్ నాయకులు నర్సింహా రెడ్డి , సీనియర్ జర్నలిస్టులు పి. విక్రమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్


### కుట్టు శిక్షణలో సర్టిఫికెట్లు జారీ



**షాద్ నగర, మహా:** మహిళలు ఆర్థికంగా ముందడుగు వేయాలని షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 30 మంది మహిళలకు ఫెమిన మహిళ సేవా మండలి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలకు ధ్రువపత్రాలను జారీ చేశారు. ఉచితంగా కుట్టు శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందనీ ఫెమినా నిర్వాహకురాలు ఆలియా సుల్తానా బేగం తెలిపారు. ఈ కార్యక్రమానికి బాబర్ అలీ ఖాన్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ మహమ్మద్ ఇబ్రహీం విచ్చేసి అందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. దాంతోపాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మైనారిటీల కోసం నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలు మరియు చదువుకు ఇస్తున్న ఇంపార్టెన్స్ గూర్చి బాబర్ అలీ ఖాన్ క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో చదువుకు ప్రాధాన్యత నివ్వాలి మన హక్కును మనము తీసుకోవాలీ అంటే ప్రతి ఒక మనిషి చదివి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నబిలా అమ్రిన్ మానస అరుణ చంద్రకళ మరియు అధ్యక్షురాలు ఆలియా సుల్తానా పాల్గొన్నారు..

# కార్మికులకు తప్పిన అగ్ని ప్రమాదం

### పంటల్లో కాలిపోయిన నిత్యవసర సరుకులు.. వెంటనే స్పందించిన అగ్నిపాక సిబ్బంది





**రాజేంద్రనగర్, మహా :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మై గ్రేట్ లేబర్ నీమాసముండే రేకుల షెడ్లలో మంగళవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటల దాటికి సుమారు 4 రేకుల ఇల్లులు దగ్ధమయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్నా అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఎవరికి ఎలాంటి ప్రాణానష్టం కలగకపోవడంతో అధికారులు స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కేసు నమోదు చేసిన నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు


# ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి అభినందనలు



**రాజేంద్రనగర్, మహా:** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి ఆర్యవైశ్య సంఘంలో పాపిశెట్టి కార్తీక్ ని ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం అభినందించారు. ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణంగా పాపిశెట్టి కార్తీక్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతు రంగారెడ్డి జిల్లాలోనే ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. ఈ శుభసందర్భంగా ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం కార్తీక్ కు రూ. 21,000/ ప్రోత్సాహకాలను సోమ శ్రీనివాస్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి నగదును పాపిశెట్టి కార్తీక్ అందజేశారు.

# దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

## వారం రోజుల్లో 164 కొత్త కేసులు



**వరంగల్ మహా;** 2020లో కోవిడ్ మహమ్మారి ప్రపంచ దేశాలను వణికించింది. ఇప్పుడు మరోసారి కోవిడ్ కేసులు దేశంలో నమోదు అవుతున్నాయి. ఇప్పటికే దేశంలో 257 కేసులు నమోదైనట్లు భారత్ కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. అయితే క్యాన్సర్తో బాధపడుతున్న మహిళ (59), కిడ్నీ సమస్యతో బాధపడుతున్న 14 ఏళ్ల బాలుడు చనిపోయారు. వీరిద్దరికి కోవిడ్ టెస్ట్ చేయగా పాజిటివ్ అని తేలింది. ముఖ్యంగా మే 12వ తేదీ నుంచి వారం రోజుల వ్యవధిలోనే 164 కొత్త కేసులు వెలుగు చూడటం గమనార్హం. అయితే దేశంలో ప్రస్తుత కోవిడ్ 19 పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పష్టం చేస్తు న్నారు. హాంకాంగ్, సింగపూర్ వంటి దేశాల్లో కరోనా కేసులు ఇటీవల పెరుగుతున్నాయని, ఆ ప్రభావం కొంతమేర భారత్ పై కనిపిస్తోందని వారు విశ్లేషిస్తున్నారు. అయినప్పటికీ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని సూచిస్తున్నారు.కేసుల వారీగా పరిశీలిస్తే, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కరోనా ప్రభావం ఎక్కువగా ఉందని గత వారం రోజుల్లో కేరళలో 69 కొత్త కరోనా కేసులు నమోదు కాగా, మహారాష్ట్రలో 44, తమిళనాడులో 34 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా మహారాష్ట్రలో ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు వార్తలు వచ్చినప్పటికీ, అవి కోవిడ్ మరణాలు కావని వైద్యులు ధృవీకరించారు. మరణించిన ఇద్దరికీ కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినప్పటికీ వారు ఇతర తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, ఆ కారణాలతోనే మరణించారని వైద్యులు వివరించారు. ప్రస్తుతం మహారాష్ట్రలో 56 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో కేంద్రం అప్రమత్తమైంది. ముఖ్యంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

# పీసీపీ ఎన్డీటీ యాక్ట్ అమలులో కఠిన చర్యలు తీసుకోవాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.. లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై సమీక్ష సమావేశం



**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళ వారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు పాల్గొని జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని కమిటీ సభ్యులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేయు స్కానింగ్ సెంటర్ల పై దృష్టి సారించాలని ,అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా భ్రూణ హత్యలు జరగకుండా ప్రజలలో అవగాహన కల్పించుటకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఉన్న కళా జత బృందాల చే అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో కొన్ని మండలాలలో లింగ నిర్ధారణ చేయడం వలన బాలికల నిష్పత్తి చాలా వ్యత్యాసముగా ఉంటుందని, ఇట్టి వ్యత్యాసం వలన భవిష్యత్తు తరాలకు సమస్యలు ఎదురవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. పిసిపి ఎన్డిటి ఆక్ట్ అమలులో కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేకించి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పక్షుల నిర్వహణ సెంటర్లపై అనుమానం ఉన్న ప్రతి సెంటర్ పై పర్యవేక్షణ చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోట్ల రాధాదేవి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయు వారి పైన కఠిన చర్యలతో పాటు వారిని శిక్షించడానికి కోర్టులు సహకరిస్తాయని తెలిపారు. అనంతరం వరంగల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంకిత్ కుమార్ సంక్వాలే మాట్లాడుతూ పోలీస్ శాఖ నిరంతరము పర్యవేక్షణ లో ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూరు ఏసిపి తిరుపతి, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ , సర్కిల్ఇన్స్పెక్టర్ వెంకన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దేశానికి ఆపద వస్తే అంతు చూసేందుకు సైన్యం సిద్ధంగా ఉంది

## ఆపరేషన్ సింధూర్ తో మన సైనిక సత్తా యావత్ ప్రపంచానికి తెలిసింది

### సైనికులకు అండగా మేము సైతం తిరంగా యాత్ర.. జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్



**రాజేంద్రనగర్, మహా :** ఆపరేషన్ సింధుర్ విజయవంతం కావడంతో కేంద్ర ప్రభుత్వం దీనికి గుర్తుగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర నిర్వహిస్తుంది. రంగారెడ్డి రూరల్ అధ్యక్షులు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో తిరంగా యాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తిరంగా యాత్రలో పాల్గొన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భద్రత సైనిక విజయాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిబద్ధత ప్రజలకు వివరించడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం అన్నారు. యుద్ధానికి విరామం తప్ప ముగియలేదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దేశానికి ఆపద వస్తే తీవ్రవాదుల అంతు చూసేందుకు సిద్ధంగా దేశ పౌరులు ఉన్నారు. ఆపరేషన్ సింధూర్ తో భారతదేశ సైనిక సత్తా ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు. పాకిస్థాన్ ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లకుండా కరుడుగట్టిన 100కు పైగా తీవ్రవాదులను మట్టి కరిపించిన ఘనత మన సైనికుల దన్నారు. జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ పాకిస్తాన్లో దాక్కున్న తీవ్రవాదులను పాకిస్తాన్ లోకి దూరి చంపేస్తామని హెచ్చరించారు.బెల్గాం దాడిలో అమాయకులైన ప్రజలను పొట్టన పెట్టుకున్న తీవ్రవాదులను ఎక్కడ దాక్కున్న ఇంట్లోకి వెళ్లి చరమగీతం పాడాల్సిందన్నారు. భారత్ తో పెట్టుకుంటే పాకిస్తాన్ ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని హెచ్చరించారు. సైనిక శక్తిని మరోసారి పాకిస్తాన్ రుచి చూచిందన్నారు. భారతదేశానికి గర్వించదగ్గ మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. ఎవరు కన్నెత్తి చూసిన పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. వైమానిక దాడుల్లో పాకిస్థాన్లోని 11 ఎర్ బేసెస్ లను నేలమట్టం చేశామన్నారు. టర్కీతో అడుక్కున్న డ్రోన్లను నీలమట్టం చేశాము. ఇప్పటికైనా పాకిస్తాన్ తన రీతిని మార్చుకోవాలన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశంలో పౌరులు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు. సమర్థవంతమైన నాయకత్వంలో భారతదేశం ప్రపంచ పటంలో ఆర్థికంగా వైమానిక రంగాల్లో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

## హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

### వివిధ బ్యాంకర్లతో జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం






**హన్మకొండ మహా;** జిల్లాలోని వివిధ బ్యాంకులు జిల్లాకు సంబంధించిన నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని వివిధ బ్యాంకుల అధికారులు, వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 202425 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లక్ష్యం రూ. 7413 కోట్లు కాగా ఇందులో రూ. 6214 కోట్లు బ్యాంకుల వారీగా వితరణ జరగగా ఇప్పటివరకు చేరుకున్న ఆర్థిక లక్ష్యాలు, వ్యవసాయ, వ్యవసాయేతర, పరిశ్రమలు, ఆర్ సెటి, పీఎంఈజీపీ, ఆర్థిక అక్షరాస్యత, డీఆర్డీఏ, మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ, బ్యాంకులవారీగా అందించిన రుణాలు, ఆర్థిక చేరిక లక్ష్యాల ప్రణాళిక, తదితర అంశాలపై బ్యాంకర్లతో సమీక్షించారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లా సంప్రదింపుల కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ దామెర మండలానికి సంబంధించి బ్యాంకును ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. వార్షిక ఋణ ప్రణాళిక ఆధారంగా బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు పురోభివృద్ధి సాధించడానికి బ్యాంకు లింకేజీ రుణాలను అందించాలన్నారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, నాబార్డ్ ఏజీఎం చైతన్య రవికుమార్, ఆర్.బి.ఐ. తానియా, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఇతర అధికారులతో పాటు జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బాలుర వసతి గృహాన్ని అందుబాటులోకి తెస్తాం

## విద్యా వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట

### నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఆమనగల్లు పట్టణంలోని బీసీ వసతి గృహానికి, అతి త్వరలోనే నూతన భవనాన్ని నిర్మించి, బీసీ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలోని మాడుగుల దారిలో శిథిలావస్థలో ఉన్న బీసీ వసతి గృహం, గత ఆరేళ్లుగా నిరుపయోగంగా ఉన్న భవనాన్ని వినియోగంలోకి తేవాలని మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు వినతి మేరకు స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలు శిథిలావస్థలో ఉన్న భవనాన్ని సందర్శించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో మాట్లాడగా కలెక్టర్ బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేశవ్ రామ్ పంపించారు. ప్రస్తుతం బీసీ భవనానికి 21 గుంటల భూమి (2500) గజాల స్థలం ఉన్నదని. బీసీ గురుకుల భవన, బీసీ వసతిగృహ నిర్మాణానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. విద్యా వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పీసీబీ మెంబర్ బాలాజీ సింగ్, తహసీల్దార్ సిహెచ్ లలిత, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వసుపుల మానయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మండ్లీ రాములు, మెకానిక్ బాబా, శ్రీను నాయక్, మహేషు, ఫరీద్ సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు



**వరంగల్ మహా;** అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ హెచ్చరించింది. కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ సహా తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపు కర్ణాటకలో తుఫాను తీరం దాటే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. మే 23 వరకు కొనసాగనున్న అల్పపీడన ప్రభావం ఉండనుంది. ఏపీలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, వైఎస్సార్, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, శ్రీపొట్టిశ్రీ రాములు, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరో 4 రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. దీంతో రాబోయే 3 రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 - 5 డిగ్రీల మేర తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. సోమవారం (మే 19) వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురవగా.. మంగళవారం (మే 20) కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40ః కిలోమీటర్ల వేగంతో వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇక బుధవారం (మే 21), గురు, శుక్ర వారాల్లో కూడా పలు జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మొత్తంగా నేటి నుంచి వరుసగా నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉంది. రైతులు ఈ అకాల వర్షాలకు తమ పంటలకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# రెండు రోజులు నీటి సరఫరా బంద్

## టయోటా షోరూం వద్ద పైపులైనుకు కొనసాగుతున్న మరమ్మత్తు పనులు

**వరంగల్ మహా;** అండర్ రైల్వే జోన్ కు నీటి సరఫరా జరిగే ధర్మసాగర్ నుండి వచ్చే ప్రధాన పైపులైను కు టయోటా షోరూం (అమ్మ వారి పేట వెళ్ళు రోడ్డు) వద్ద పగిలి లీకేజీ కారణంగా ఆ పైపు లైనుకు మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున రెండు రోజుల పాటు (బుధ, గురు వారాల్లో) నీటి సరఫరా జరుగదని అట్టి ప్రాంత వాసులు గమనించి సహకరించాలని బల్దియా ఇన్చార్జి ఎస్ఈ శ్రీరామోజు శ్రీనివాస్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అండర్ రైల్వే జోన్ పరిధిలోని ప్రాంతాలైన కరీమాబాద్, ఎస్ ఆర్ ఆర్ తోట, ఖిలా వరంగల్, శివనగర్, ఉర్సు, కరీమాబాద్, చింతల్, పెరుకవాడ ప్రాంతాల్లో రెండు రోజుల పాటు నీటి సరఫరా జరుగదని ఈ ప్రాంతవాసులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# ఇన్స్పెక్టర్ సస్పెండ్



**వరంగల్ మహా;** వరంగల్ మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ గా జూపల్లి వెంకటరత్నం అక్టోబర్ లో విధుల్లో చేరిన కొంతకాలం తర్వాత ఆయన పలు వివాదాల్లో చిక్కుకున్నారు. ఆ ఇన్స్పెక్టర్ పని తీరు పై గత ఆరు నెలలుగా అనేక విమర్శలు ఉన్నాయి. గతంలో రాజకీయ ఒత్తిళ్లతో జయశ్రీ అనే మహిళ 21 జనవరి 2025న లిఖితపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకపోగా, తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా ఈ కేసులో 9 ఏండ్ల క్రితం మరణించిన బత్తిని చంద్రశేఖర్ అనే వ్యక్తి పేరును కూడా చేర్చి కేసు నమోదు చేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది. పలు కేసుల్లో బాధితులకు న్యాయం చేయకపోగా ప్రత్యర్థులకు స్థానిక రాజకీయ నేతలు చెప్పిన విధంగా నడుచుకొని పలు కేసుల్లో ముడుపులు దండుకున్నారనే ఆరోపణలు జోరుగా సాగింది. చిలికి చిలికి గాలివానలా మారి చివరకు ఇతని లీలలు ఉన్నత అధికారుల చెంతకు చేరాయి. ఈ మేరకు స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ దర్యాప్తు చేయగా ఈ వివాదాల్లో నిందితులకు సహకరించినందుకు అలాగే మరో కేసులో మహిళ నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసిట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో మంగళవారం మీల్స్ కాలనీ సీఐ జె. వెంకటరత్నంను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేసేదాకా ఉద్యమిస్తాం

## సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** యాచారం మండలంలోని గుణగల్ క్రీడ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి, దీర్ఘకాలిక ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. బడా పెట్టుబడి దారులు కార్పొరేట్ శక్తులకు, లక్షల కోట్ల కార్మిక వర్గ సంపదని రాయితీల రూపంలో రద్దు చేయడం, కార్మికులకు మాత్రం కనీస వేతనాలు ఇవ్వకుండా భద్రత కల్పించకుండా వారి హక్కులను కాలరాసే విధానాలను కొనసాగించడం ఇదేనా దేశభక్తి అని ప్రశ్నించారు. పార్లమెంట్ లో పూర్తి మెజార్టీ లేకపోయినా బూర్జువా పార్టీల సహాయంతో లేబర్ కోడ్ లను ఆమోదించుకోవడంపై విమర్శించారు. ఒకవైపు దేశంలో నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ, మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, లక్షల కోట్ల ప్రజా ధనాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే బిజెపికి దేశభక్తి గురించి మాట్లాడే కనీస అర్హత లేదని అన్నారు. దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో నిన్న జరగాల్సిన సమ్మెను జూలై 9కి వాయిదా వేయడం జరిగిందని అన్నారు. లేబర్ కోడ్ లను రద్దు చేసి 8 గంటల పని దినాలు అమలు చేయాలని, కనీస వేతనాలు అమలుకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తదితర కార్మిక వర్గ డిమాండ్లతో జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికులు వారికి అండగా కర్షకులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అండాలు, బోడ కృష్ణ, రాములు, కార్మికులు సలోమి, వినోద, విమల ,అంజమ్మ, నాగమణి, శోభ ,సరిత, శేఖర్ ,మల్లేష్, సుజాత, లక్ష్మమ్మ ,పోశయ్య, సాలయ్య, యాదయ్య ,శివుడు, శ్రీకాంత్, రాములు, రవి ,శివకుమార్, తిరుమలమ్మ ,యాదమ్మ, యశోద, విజయ రాణి, లక్ష్మమ్మ, సుజాత, నర్సమ్మ, పోచమ్మ ,జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# డీజీ ఇంటెలిజెన్స్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ

**హన్మకొండ మహా;** కాళేశ్వరంకు వెళ్తు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిథి గృహానికి చేరుకున్న తెలంగాణ ఇంటెలిజెన్స్ డిజిపి శివధర్ రెడ్డి ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు విషయాల పై ముచ్చటించు కున్నారు.




# కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ అభినందనీయం

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మహా:** వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సప్తగిరి కాలనీలోని కేజీబీవీలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నుండి సుమారు 100 మంది విద్యార్థినులకు ఈనెల ఆరవ తేదీ నుండి శిక్షణ ఇచ్చామని అన్నారు. సంగీతం, నృత్య ప్రదర్శన, పెయింటింగ్, కంప్యూటర్ పరిజ్ఞానం స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, ఆర్ట్ క్రాఫ్ట్స్ వంటి వాటిల్లో కేజీబీవి విద్యార్థినిలు శిక్షణ పొందారని తెలిపారు. 15 రోజులపాటు వీరంతా శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆయా రంగాలలో అద్భుత ఫలితాలు చాటారని పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించే మరిన్ని శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్లో టాపర్లుగా నిలిచిన కేజీబీవీ విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కేజీబీవీ విద్యార్థుల యోగ, నృత్యం, ఆర్ట్ క్రాఫ్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

# ఒక్కరి దూరం.. ఇద్దరినీ చేరువ చేసింది !

## కొలనూరులో అన్నదమ్ముల ఆత్మీయ కలయిక



**కొలనూరు, మహా:** మానవ సంబంధాలలో ప్రేమకు, రక్తబంధానికి ఎటువంటి పరిమితులు లేవని నిరూపించిన ఘటన కొలనూరు గ్రామంలో జరిగింది. చిన్న చిన్న అభిప్రాయ భేదాలతో పలకరింపులకు దూరమైన స్వంత అన్నదమ్ములను బంధువు మరణం కలిపింది. వివరాల్లోకి వెళితే కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి మామిండ్ల నాగయ్య , మామిండ్ల రామయ్య స్వంత అన్నదమ్ములు. ఇద్దరికీ 64 సంవత్సరాల కు పైగా వయస్సు ఉంటుంది. చిన్న చిన్న అభిప్రాయ భేదాల వల్ల, ఒకే గ్రామంలో ఉంటున్న దశాబ్ద కాలంగా ఒకరికొకరు మాట్లాడుకోవడం లేదు. వృద్ధాప్యానికి చేరువైన రక్తం పంచుకుని పుట్టిన అన్నదమ్ములు మాట్లాడుకోక పోవడం మామిండ్ల నాగయ్య కుమారుడు శ్రీనివాస్ ను కలిచివేసింది. ఎలాగైనా ఇద్దరినీ కలపాలని శ్రీనివాస్ ప్రయత్నాలు చేస్తున్నాడు. కానీ సఫలం కాలేకపోయారు. ఇదిలా ఉండగా మామిండ్ల నాగయ్య - రామయ్య ల మేనల్లుడు కూన తిరుపతి నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఈ నెల 18 న పిట్టకు పెట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంకు మామిండ్ల నాగయ్య , మామిండ్ల రామయ్య లు ఇద్దరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఖచ్చితంగా ఇద్దరినీ కలపాలని మామిండ్ల శ్రీనివాస్ భావించారు. సోదరులు మామిండ్ల అంజయ్య, శ్రీనివాస్, మామిండ్ల రాజు, తిరుపతి, ఇతర బంధువులకు చెప్పడంతో వారు సహకారం అందించారు. మామిండ్ల నాగయ్య - రామయ్య లు ఇద్దరినీ ఒక చెంతకు చేర్చి బంధాల ప్రాధాన్యత వివరించారు. ఇద్దరూ చెమర్చిన కళ్లతో ఆలింగనం చేసుకున్నారు. ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. కూన తిరుపతి మరణం తిరిగి కలిపిన బంధం అంటూ ఇరువురి కలయికను బంధువులు సెలెబ్రేట్ చేసుకున్నారు. ఈ సంఘటన కుటుంబ ఐక్యతకు ప్రతీకగా సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది. అన్నదమ్ముల కలయికను నెటిజన్ లు స్వాగతిస్తున్నారు.



# గతి తప్పుతున్న చైనా ఆధిపత్యం

ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి, మిలిటరీ అప్లికేషన్లతో సహా హైటెక్ పరిశ్రమలకు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (ఆర్ఈఈస్కాండియం, యిట్రియం, లాంథనం, సీరియం, సెమారియం.. వంటి అరుదుగా దొరికే లోహాలు) కీలకం. దశాబ్దాలుగా చైనా ఎర్త్ మైనింగ్, లోహ శుద్ధిలో ఆధిపత్య శక్తిగా ఉంది. ప్రపంచ ఉత్పత్తిలో 70% వరకు దాదాపు అన్ని ప్రాసెసింగ్ కార్యకలాపాలను ఇది నియంత్రిస్తుంది. ఇటీవల పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఆర్ఈఈకు సంబంధించి చైనాపై ఆధారపడడాన్ని తగ్గించాలని ఇతర దేశాలు యోచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాయి. ఆర్ఈఈలను స్వతంత్రంగా ప్రాసెసింగ్ చేసుకోవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టాయి.

**లైనాస్ రేర్ ఎర్త్స్**

అరుదైన లోహాల ఉత్పత్తిలో 'లైనాస్ రేర్ ఎర్త్స్' సంస్థ కీలకంగా మారుతుంది. ఇది చైనా వెలుపల భారీ అరుదైన లోహాల వాణిజ్య ఉత్పత్తిదారుగా ఉంది. ఆర్ఈఈ ప్రాసెసింగ్‌పై చైనా గుత్తాధిపత్యాన్ని విచ్ఛిన్నం చేయడంలో మలేషియా కేంద్రంగా ఈ ప్లాంట్ పని చేస్తుంది. ప్రపంచ అరుదైన లోహాల సరఫరాలకు వ్యూహాత్మక ప్రత్యామ్నాయంగా దాని పాత్రను బలోపేతం చేసుకుంటోంది. లైనాస్‌కు యూఎస్ ప్రభుత్వం నుంచి మద్దతు లభిస్తోంది.

**ప్రత్యామ్నాయాలు**

చైనీస్ రేర్ ఎర్త్ సరఫరాలపై ఆధారపడటం వల్ల కలిగే ఆర్థిక, భద్రతా ప్రమాదాలను గుర్తించి అనేక దేశాలు తమ సొంత వనరులను అభివృద్ధి చేసుకుంటున్నాయి. స్థానికంగా మైనింగ్ కార్యకలాపాలను మెరుగుపరచడానికి తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి.

**అక్లారా రిసోర్సెస్ (బ్రెజిల్):**

యూఎస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సరఫరా చేయడానికి ఈ రేర్ ఎర్త్ గనిని అభివృద్ధి చేస్తున్నారు. ప్రపంచ ఆర్ఈఈ సరఫరా గొలుసులో లాటిన్ అమెరికా పాత్రను ఇది మరింత పెంచుతుందని భావిస్తున్నారు.

**యుకోర్ రేర్ మెటల్స్ (యూఎస్):**

అమెరికా రక్షణ శాఖ నిధులతో ఈ సంస్థ చైనా ప్రాసెసింగ్ పద్ధతులపై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో కొత్త సెపరేషన్ టెక్నాలజీపై పనిచేస్తోంది.

**ఆస్ట్రేలియా, కెనడా:**

ఈ దేశాలు తమ రేర్ ఎర్త్ మైనింగ్ సామర్థ్యాలను వేగంగా విస్తరిస్తున్నాయి. బహుళ కంపెనీలు స్థానిక నిక్షేపాలను అన్వేషిస్తున్నాయి.

# నిస్సాన్ తయారీ ప్లాంట్ల మూసివేత? కంపెనీ క్లారిటీ

దేశంలోని కొన్ని తయారీ ప్లాంట్లను మూసివేస్తారని వస్తున్న వార్తలను నిస్సాన్ మోటార్ ఇండియా అధికారికంగా తోసిపుచ్చింది. తమ కార్యకలాపాలు, డీలర్లు, భాగస్వాములు, వినియోగదారులకు సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొంది. ఇండియాలో తమ సర్వీసులపట్ల నిబద్ధతతో ఉన్నట్లు కంపెనీ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపింది.


**తయారీ కార్యకలాపాలపై స్పష్టత**

నిస్సాన్ కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా మెక్సికోలో ఫ్రాంటియర్, నవరా పికప్స్ ఉత్పత్తి ఏకీకృతం చేస్తున్నట్లు ప్రకటించడంతో ఈ పుకార్లు వెలువడ్డాయి. అయితే ఈ మార్పుల వల్ల భారత తయారీ ప్లాంట్లు ప్రభావితం కావని నిస్సాన్ స్పష్టం చేసింది. భారతదేశంలో తమ వ్యాపార వ్యూహం బలంగా ఉందని, ఏ కర్మాగారంలో కార్యకలాపాలను నిలిపివేసే అధికారిక ప్రణాళికలు లేవని వాటాదారులకు హామీ ఇచ్చింది.

**రెనాల్ట్‌కు ఆర్ఎన్ఏఐపీఎల్ వాటా**

మార్చి 2025లో రెనాల్ట్ గ్రూప్ రెనాల్ట్ నిస్సాన్ ఆటోమోటివ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్ఎన్ఏఐపిఎల్)లో 51% వాటాను కొనుగోలు చేస్తుందని నిస్సాన్ ప్రకటించింది. ఈ చర్య రెనాల్ట్‌నిస్సాన్ ప్రపంచ భాగస్వామ్యాన్ని కీలకం కానుందని కంపెనీ తెలిపింది. ఇది చెన్నై ఆధారిత ఉత్పత్తి కేంద్రంపై రెనాల్ట్ పూర్తి నియంత్రణను తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇదిలాఉండగా, నిస్సాన్ భారతదేశ వ్యాపారం పూర్తిగా పనిచేస్తుందని, కస్టమర్ నిమగ్నత, డీలర్‌షిప్ విస్తరణపై నిరంతరం దృష్టి పెడతామని కంపెనీ స్పష్టం చేసింది.







# లాభాలకు బ్రేక్..

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

స్వల్ప లాభాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి భారీ నష్టాలలో ముగిశాయి. సెన్సెక్స్ 886.65 పాయింట్లు లేదా 1.08 శాతం నష్టంతో.. 81,172.77 వద్ద, నిఫ్టీ 270.85 పాయింట్లు లేదా 1.09 శాతం నష్టంతో 24,674.60 వద్ద నిలిచాయి. ఆల్కలీ మెటల్స్, తత్వ చింతన్ ఫార్మా కెమ్, కాప్స్టన్ సర్వీసెస్, హోండా ఇండియా పవర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, HLE గ్లాసకోట్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరగా.. గణేష్ బెంజోప్లాస్ట్, క్వెస్ కార్ప్, జయస్వాల్ నెకో ఇండస్ట్రీస్, డీఓఎంఎస్ ఇండస్ట్రీస్, కొచ్చిన్ షిప్‌యార్డ్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి.

# పక్క దేశంలో స్టార్‌లింక్ పాగా





ఎలాన్‌మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ యాజమాన్యంలోని శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీస్ స్టార్ లింక్ బంగ్లాదేశ్‌లో అధికారికంగా సేవలు ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది దేశ డిజిటల్ కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో గణనీయమైన పురోగతిని సూచిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్, నెట్‌వర్క్ సమస్యలతో పోరాడుతున్న మారుమూల, వెనుకబడిన ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించాలనే లక్ష్యంతో ఈ సర్వీసులు ప్రారంభించిస్తున్నట్లు అధికారులు తెలిపారు. స్టార్ లింక్ విభిన్న యూజర్ అవసరాలను తీర్చడానికి బంగ్లాదేశ్‌లో వివిధ సబ్‌స్క్రిప్షన్ ప్యాకేజీలను ప్రవేశపెట్టింది. స్టార్ లింక్ రెసిడెన్స్ ప్లాన్‌లో భాగంగా నెలకు 6,000 టాకా ధర(రూ.4,200)తో ప్రామాణిక గృహ వినియోగానికి ఇంటర్నెట్ అందిస్తున్నారు. రెసిడెన్సీ లైట్ ప్లాన్‌లో భాగంగా నెలకు 4,200 టాకా(రూ.2,900) ధరతో నెట్ సేవలు అందిస్తున్నారు. వన్ టైమ్ సెటప్ ఫీజు కింద 47,000 టాకాలు(రూ.32,000) చెల్లించాల్సి ఉంటుంది. స్టార్ లింక్ డిష్, రౌటర్‌తో సహా పరికరాల ఖర్చులు ఇందులో కవర్ అవుతాయి.

**స్టార్‌లింక్ ప్రత్యేకతలు**

- అంతరిక్షంలోని ఉపగ్రహాల నెట్‌వర్క్ ద్వారా ఇంటర్నెట్ కనెక్టివిటీ నేరుగా భూమిపై ఉన్న వివిధ డివైజ్‌లకు చేరుతుంది.
- ఈ కనెక్షన్‌కు చందా కేబుల్ సర్వీస్ డైరెక్ట్ టు హోం (డీటీహెచ్)కు కట్టిన మాదిరిగా ఉంటుంది.
- ఇంటర్నెట్ కోసం ఈ కంపెనీ పోర్టబుల్ శాటిలైట్ డిష్ కిట్‌ను అందజేస్తుంది. దీనిని ఇంటిపై శాశ్వత పద్ధతిలో బిగించవచ్చు.
- ముందుగా ఇళ్లలో వైఫై రూటర్ ఆధారిత వైర్ కనెక్షన్ కలిగి ఉండాలి. దీనిని ఆ తర్వాత వైర్‌లెస్ పద్ధతిలో స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు, కంప్యూటర్లు, ఇతర ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ గాడ్జెట్స్‌కు జతచేయొచ్చు.
- ప్రపంచంలో ఏ మూలన ఉన్నా సర్వీస్ అందించగలదు. మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ఇంటర్నెట్ సేవలను పొందవచ్చు.



## దేశం-విదేశం | NATIONAL-INTERNATIONAL



# ఇవేం రోడ్లు?..

## బీబీఎంపీకి రూ.50 లక్షల నోటీస్

**బెంగళూరు: ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే అందుకు అనువైన రోడ్లు ఎంతో అవసరం. అయితే భారతదేశ ఐటీ రాజధానిగా పేరొందిన బెంగళూరులో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. గుంతలు, గతుకులు, వర్షం పడితే చాలు నీటితో నిండిపోయే రోడ్లు బెంగళూరు వాసులను ఇబ్బందుకు గురిచేస్తున్నాయి. ఈ ఇక్కట్లపై స్పందించిన బెంగళూరుకు చెందిన దివ్య కిరణ్(43) బృహత్ బెంగళూరు మహానగరపాలిక (బీబీఎంపీ)కి నోటీసులు పంపించారు.**



బెంగళూరు నగరంలోని రోడ్లపై ప్రయాణిస్తున్న కారణంగా తనకు శారీరక బాధలు ఎదురవడమే కాకుండా, మానసిక సమస్యలు కూడా తలెత్తాయని పేర్కొంటూ ఆయన బీబీఎంపీకి రూ. 50 లక్షల పరిహారం కోరుతూ లీగల్ నోటీసు పంపించారు. నగరానికి చెందిన సామాన్య పౌరుడినైన తాను పన్నులను చెల్లిస్తూ, నగర అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నానని కిరణ్ పేర్కొన్నారు. అయితే గతుకుల రోడ్లపై ప్రయాణిస్తున్నప్పుడు ఏర్పడే కదలికల కారణంగా తాను తీవ్రమైన మెడ, వీపు నొప్పులకు లోనయ్యానని పేర్కొన్నాడు. ఈ నొప్పుల నుంచి ఉపశమనానికి ఐదు సార్లు ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్(Orthopedic specialist)లను సంప్రదించాల్సి వచ్చిందని కిరణ్ ఆ నోటీసులో పేర్కొన్నాడు. నగర రోడ్లపై ప్రయాణిస్తున్న కారణంగా తన క్లయింట్ కిరణ్ పలు ఇబ్బందుకు ఎదుర్కొంటున్నాడని ఇంజక్షన్లు, చికిత్సలు, నొప్పి నివారణ మందులు.. అతని రోజువారీ జీవితంలో భాగంగా మారిపోయాయని అడ్వకేట్ కేవీ లవీన్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో దివ్య కిరణ్ ఆటోలు, టూవీలర్‌లలో ప్రయాణించడం అసాధ్యంగా మారిందని, క్యాబ్‌లు కొంచెం సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, రోడ్ల దుస్థితి కారణంగా అవి కూడా అతని బాధను తప్పించలేకపోతున్నాయని లవీన్ పేర్కొన్నారు. నగరంలోని రోడ్ల పరిస్థితి అతని వృత్తిపరమైన జీవితాన్ని దెబ్బతీసిందని ఆరోపించారు. తాను ఎదుర్కొంటున్న సమస్యలకు బీబీఎంపీ నిర్లక్ష్యమే కారణమని దివ్య కిరణ్ ఆరోపించారు. దీనికి ప్రతిగా తనకు రూ. 50 లక్షల పరిహారాన్ని 15 రోజుల్లోగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ దీనిపై స్పందించకుంటే పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పిల్) కూడా దాఖలు చేస్తాననని కిరణ్ తెలిపారు.

# బీర్ బాటిళ్ల ట్రక్ బోల్తా: ఎగబడిన జనం, ఘోరం ఏంటంటే!

బీర్ బాటిళ్ల లోడుతో నిండిన ట్రక్కు బోల్తాపడింది. దీంతో బీర్ బాటిళ్లను దక్కించుకునేందుకు జనాలు ప ఓటీలుపడ్డారు. డ్రైవర్‌ను, క్లీనర్ ట్రక్కులో చిక్కుకుపోయారు. ఆర్తనాదాలు చేస్తున్నారు. వారికి సహాయం చేయడానికి బదులుగా అయితే, బాటసారులు, స్థానికులు రోడ్డుపై చెల్లాచెదురుగా ఉన్న బీరు బాటిళ్లను పట్టుకుని లగెత్తారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. మీ బీర్ పిచ్చి తగలడ, కాస్త మారండిరా బాబూఅంటూ నెటిజన్లు కమెంట్లతో మండిపడుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఈ ఘటనచోటుచేసుకుంది. కట్ని జిల్లా చాపారా గ్రామం సమీపంలోని జాతీయ రహదారిపై సవందలాది మద్యం కార్టన్‌లతో నిండిన ట్రక్కు బోల్తా పడింది. ట్రక్కు లోపల చిక్కుకున్న డ్రైవర్, క్లీనర్‌కు సహాయం చేయడానికి కొంతమంది మొదట ముందుకు వచ్చారు. కానీ బీరు బాటిళ్లను మర్చి మానవత్వాన్ని మర్చిపోయారు. దొరికింది దొరికినట్టు మందు సీసాలను దొరకబుచ్చుకొని కాళ్లకు పనిచెప్పారు. ఈ మొత్తం సంఘటన వీడియోలో రికార్డ్ చేయబడింది మరియు సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రమాదంలో చిక్కుకుపోయిన డ్రైవర్‌గురించి గానీ క్లీనర్ గురించి గానీ ఏ మాత్రం పట్టించుకోకుండా పట్టించుకోలేదు నెటిజన్టు కమెంట్స్ చేశారు. కొందరు బీరును సంచులలో మోసుకెళ్లగా, మరికొందరు తమ భుజాలపై డబ్బాలను ఎత్తుకుని పారిపోయారు. డజన్ల కొద్దీ వ్యక్తులు సీసాలను దోచుకుంటున్న సంఘటన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## లక్షల రూపాయల నష్టం జరిగినట్లు అంచనా

**పోలీసులకు సమాచారం అందిన వెంటనే, సలీమ్నాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ అఖిలేష్ దహియా నేతృత్వంలోని బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. గాయపడిన డ్రైవర్, క్లీనర్‌ను చికిత్స కోసం కట్ని జిల్లా ఆసుపత్రికి పంపారు. మరోవైపు మిగిలిన మద్యంను భద్రపరచడానికి ఎక్సైజ్ శాఖ సంఘటనా స్థలానికి చేరుకునే లోపే స్థానికులు భారీ మొత్తంలో వాటిని ఎత్తుకుపోయారు. ప్రమాదం, జనాల కక్కుర్తి వల్ల నష్టం లక్షల రూపాయలలో ఉందని మద్యం కాంట్రాక్టర్ పేర్కొన్నాడు. కేసు నమోదు చేసిన అధికారులు వైరల్ వీడియోల ఆధారంగా అనుమానితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. చట్టపరమైన చర్యలుతీసుకునేందుకు ఫుటేజ్‌లో కనిపించిన వ్యక్తులను గుర్తించడంలో సహాయం చేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.**

కనీస మానవత్వం లేకుండా ప్రవర్తించిన తీరు నెట్టింట విమర్శలకు దారి తీసింది. ఈ ట్రక్కు జబల్‌పూర్ నుండి భోపాల్‌లోని హజారిబాగ్‌కు వెళుతోంది. ఒక గేదె అకస్మాత్తుగా దాని ముందుకి రావడంతో ట్రక్కు బోల్తా పడిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. జంతువును కాపాడే ప్రయత్నంలో, డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు దీంతో ట్రక్కు బోల్తా పడింది.


# స్పా ముసుగులో వ్యభిచారం


**కర్ణాటక:** మండ్య నగరంలోని బెంగళూరు మైసూరు జాతీయ రహదారిలో క్లౌడ్ 11 పేరుతో నిర్వహిస్తున్న యూనిసెక్స్ సెలూన్ అండ్ స్పాపై ఒడనాడు సంస్థ సిబ్బంది, పోలీసులు సం యుక్తంగా దాడి చేశారు. ఇక్కడ వ్యభిచారం జరుగుతున్నట్లు గుర్తించి సెలూన్ యజమాని ఎలిజబెతో సహా ముగ్గురిని అరెస్ట్ చేశారు. నలుగురు మహిళలకు విముక్తి కల్పించారు. ఇతర ప్రాంతాల నుంచి మహిళలను తీసుకువచ్చి వారిని వ్యభిచారం ఊబిలోకి దింపారని పోలీసులు తెలిపారు. ఈ స్పా సమీపంలోనే విద్యా సంస్థలు ఉన్నాయి. స్పాలో చీకటి వ్యవహారాలు జరుగుతున్నట్లు ప్రజలనుంచి ఫిర్యాదులు రావడంతో ఒడనాడు సంస్థకు చెందిన స్వాన్లి పరశురామ్, సీఐ నవీన్ లు పోలీసులతో కలిసి దాడి చేశారు.



# బ్రిటిష్ కశ్మీరీ ప్రొఫెసర్ ఓసీఐ రద్దు.. కారణమిదే..

**లండన్:** భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తున్నవారిపై ప్రభుత్వం దృష్టిసారించింది. తాజాగా లండన్‌లోని వెస్ట్‌మిన్‌స్టర్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న భారత సంతతికి చెందిన బ్రిటిష్ అకాడమిక్ నితాషా కౌల్(Nitasha Kaul)కు చెందిన ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) స్టేటస్‌ను భారత ప్రభుత్వం రద్దు చేసింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియా సాయంతో వెల్లడించారు. తాను భారత వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నానని, ప్రత్యేకించి తన రచనలు, ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులు.. దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని భారత ప్రభుత్వం తనపై ఆరోపణలు గుప్పించిందని నితాషా కౌల్ ఆ పోస్టులో పేర్కొన్నారు. గోరఖ్‌పూర్‌లో జన్మించిన కౌల్ కశ్మీరీ పండిట్, బ్రిటిష్ పౌరురాలు. ఆమె వెస్ట్‌మిన్‌స్టర్ విశ్వవిద్యాలయం(University of Westminster)లో సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెమోక్రసీ (సీఎస్‌డీ) డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. రచయిత్రిగా, యాక్టివిస్ట్‌గా కూడా పనిచేస్తున్నారు. భారత ప్రభుత్వం తన ఓసీఐ స్టేటస్‌ను రద్దు చేయడాన్ని క్రూరమైన, ప్రతీకార చర్యగా ఆమె అభివర్ణించారు. 2024 ఫిబ్రవరిలో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానం మేరకు 'రాజ్యాంగం, భారత ఐక్యత" అనే అంశంపై ఒక సమావేశంలో ప్రసంగించేందుకు బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్న నితాషాను ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకుని, లండన్‌కు తిరిగి పంపించారు. ఆమె రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను విమర్శించినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు నాడు తెలిపారు. భారత ప్రభుత్వం జారీ చేసిన నోటీసులో నితాషా కౌల్.. భారతదేశ సార్వభౌమత్వంపై దురుద్దేశపూరితంగా, వాస్తవాలు లేదా చరిత్రను పట్టించుకోకుండా రచనలు, ప్రసంగాలు, జర్నలిస్టిక్ కార్యకలాపాటు సాగించినట్లు పేర్కొంది. లండన్‌లోని భారత హైకమిషన్ నిర్దేశించిన ఓసీఐ నిబంధనల ప్రకారం, భారత ప్రభుత్వం ఏ వ్యక్తికి చెందిన ఓసీఐ రిజిస్ట్రేషన్‌ను అయినా కొన్ని నిర్దిష్ట కారణాలతో రద్దు చేయవచ్చు.




మహా పత్రిక



## సడన్‌గా ఓటీటీకి టాలీవుడ్ హారర్ థ్రిల్లర్.. స్ట్రీమింగ్



ఈ మధ్య ఓటీటీల్లో సినిమాలు తెగ సందడి చేసేస్తున్నాయి. ఎప్పుడో రిలీజైన చిత్రాలు ఉన్నట్లుండి ఓటీటీల్లో దర్శనమిస్తున్నాయి. తాజాగా టాలీవుడ్ థ్రిల్లర్ సినిమా భవానీ వార్డ్ 1997 సడన్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. గాయత్రీ గుప్తా, గణేశ్ రెడ్డి, పూజా కేంద్రే, సాయి సతీష్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ హారర్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్ ఎలాంటి ప్రకటన లేకుండానే ఓటీటీలో సందడి చేస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాలో అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే ప్రస్తుతానికి ఈ మూవీ చూడాలంటే అద్దె చెల్లించాల్సిందే. రూ.99 అదనంగా చెల్లించి వీక్షించాల్సి ఉంటుంది. మనిషి చనిపోయిన తరువాత ఆత్మ దేవుడి దగ్గరకు వెళ్లాలి.. కానీ, అలా వెళ్లకుండా అదే ఆత్మ ఈవిల్ స్పిరిట్‌గా మారిపోతుందనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కించారు. ఆద్యంతం ఆడియన్స్‌ను భయపెట్టేలా ఈ సినిమా ఉండనుంది. కాగా.. ఈ సినిమాకు జీడీ నరసింహా దర్శకత్వం వహించారు. జీడీఆర్ మోషన్ పిక్చర్, విభూ మీడియా సమర్పణలో చంద్రకాంత సోలంకి, జీడీ నరసింహా నిర్మించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 7న థియేటర్లలో విడుదలైంది. హారర్ చిత్రాలను ఇష్టపడేవారికి ఈ సినిమా తప్పకుండా నచ్చుతుందని చెప్పొచ్చు.

## పెట్టుబడుల్లో బాద్‌షా ఈ దేవర

ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ నటనలో ప్రతిభ కనబరచడంతోపాటు పెట్టుబడులపై ఆసక్తి ఉన్న తెలివైన వ్యాపారవేత్తగా గుర్తింపు పొందుతున్నారు. వెండితెర ఆయనకు భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించిపెట్టినప్పటికీ, అతడి ఆర్థిక చతురత, వ్యూహాత్మక పెట్టుబడులు వ్యాపార మొఘల్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేశాయి. ఈ రోజు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా..

### డైవర్సిఫైడ్ ఇన్వెస్ట్‌మెంట్స్

జూనియర్ ఎన్టీఆర్ సినిమాలకు అతీతంగా ఆకట్టుకునే ఇన్వెస్ట్‌మెంట్ పోర్ట్‌ఫోలియోను నిర్మించారు. హైదరాబాద్, ముంబై, బెంగళూరు వంటి నగరాల్లో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తుంది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో సుమారు రూ.25 కోట్ల విలువైన విలాసవంతమైన భవనం సహా ఆయన ఆస్తులు విభిన్న రంగాల్లో విస్తరించాయి.

ఎన్టీఆర్ విలాసవంతమైన జీవనశైలికి, ఆర్థిక విజయానికి నిదర్శనంగా రూ.80 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్ ఉంది. రేంజ్ రోవర్, బీఎండబ్ల్యూ, పోర్షే, లంబోర్ఘిని ఉరుస్ వంటి హై-ఎండ్ బ్రాండ్ కార్లను కలిగి ఉన్నారు. సంపదను పెంచుకోవాలని, వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టాలని చూస్తున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎన్టీఆర్ వ్యాపార మనస్తత్వం ఎన్నో విలువైన పాఠాలను నేర్పుతుంది. రియల్ ఎస్టేట్, ప్రొడక్షన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, లగ్జరీ అసెట్స్‌లో ఎన్టీఆర్ విజయవంతంగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఇన్వెస్టర్లు తమ వనరులన్నింటినీ ఒకే రంగంలో పెట్టుబడి పెట్టడం మానుకోవాలి. అందుకు బదులుగా స్థిరమైన ఆర్థిక వృద్ధి కోసం బహుళ పరిశ్రమల్లో ఇన్వెస్ట్ చేయాలనే అందులో దాగిఉంది. జూనియర్ ఎన్టీఆర్ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లలో కొన్ని..

### మలబార్ గోల్డ్ & డైమండ్స్

అప్పీ ఫిజ్, బోరో ప్లస్ పౌడర్, జాండు బామ్, నవరత్న ఆయిల్



## గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి హీరోగా జూనియర్.. సాంగ్ రిలీజ్






కర్ణాటక మాజీ మంత్రి, పారిశ్రామికవేత్త గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'జూనియర్'. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటించగా, జెనీలియా కీలక పాత్ర పోషించారు. వారాహి చిత్రం బ్యానర్‌పై రజనీ కొర్రపాటి నిర్మించిన ఈ చిత్రం తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో జూన్ 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమాలోని 'లెట్స్ లివ్ దిస్ మూమెంట్... లెట్స్ లవ్ దిస్ మూమెంట్..' అనే సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను బెంగళూరులో నిర్వహించారు. సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ స్వరకల్పనలో శ్రీమణి సాహిత్యం అందించిన ఈ పాటను జస్ప్రీత్ జాజ్ పాడారు. విజయ్ పొలాకి నృత్య రీతులు సమకూర్చారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో కిరీటి రెడ్డి మాట్లాడుతూ– "చాలా మంచి సినిమా తీశాం. 'జూనియర్'లోని ప్రతి మూమెంట్‌ని ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమా షూటింగ్ టైమ్‌లో నాకు గాయమైంది. దాంతో కోలుకోడానికి ఏడాది పట్టింది. ఈ కారణంగా ఈ సినిమా రిలీజ్ ఆలస్యమైంది. లెజెండరీ యాక్టర్ వి. రవిచంద్రన్‌గారు మమ్మల్ని సపోర్ట్ చేసేందుకు ఈ సినిమాలో నటించారు" అని తెలిపారు. "మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. ఈ సినిమా కోసం కిరీటి చాలా హార్డ్ వర్క్ చేశాడు" అని తెలిపారు వి. రవిచంద్రన్. "రవిచంద్రన్, సెంథిల్, దేవిశ్రీప్రసాద్‌గార్లు వంటి సీనియర్స్ ఉండటం వల్ల మా 'జూనియర్' సినిమా ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవుతుందని నమ్ముతున్నాను" అని చెప్పారు రాధాకృష్ణ. "కిరీటి యాక్షన్, డ్యాన్సింగ్ స్కిల్స్ చాలా సర్‌ప్రైజ్ చేశాయి. నటుడిగా అతనికి గొప్ప భవిష్యత్ ఉంది" అన్నారు దేవిశ్రీ ప్రసాద్. ఈ వేడుకలో కొరియోగ్రఫర్ విజయ్ పోలాకి, ఛాయాగ్రాహకుడు సెంథిల్ కుమార్ మాట్లాడారు.


## అజయ్ దేవగణ్ రైడ్-2..

### ఛావా తర్వాత రెండో చిత్రమిదే!



బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగణ్ నటించిన చిత్రం 'రైడ్ 2'. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా మే 1న థియేటర్లలో విడుదలైంది. గతంలో వచ్చిన రైడ్ మూవీ సీక్వెల్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మొదటి రోజే పాజిటివ్ టాక్ కావడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 200 కోట్లు వసూలు చేసింది. దాదాపు 18 రోజుల తర్వాత ఈ బెంచ్‌మార్క్‌ను అధిగమించింది. దీంతో ఈ సంవత్సరం విక్కీ కౌశల్, రష్మిక మందన్నా నటించిన ఛావా తర్వాత ఈ ఘనత సాధించిన రెండవ బాలీవుడ్ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకు రాజ్‌కుమార్ గుప్తా దర్శకత్వం వహించారు. ఈ మూవీ విడుదలైన 19 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 201.50 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. కేవలం ఇండియాలో మాత్రమే రూ. 177.50 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఇటీవల విడుదలైన హాలీవుడ్ మూవీ 'మిషన్: ఇంపాజిబుల్‌ది ఫైనల్ రికనింగ్' కారణంగా రైడ్ 2 కలెక్షన్స్ కొద్దిగా తగ్గినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా ఇండియా వ్యాప్తంగా రూ. 151.50 కోట్ల నెట్ వసూళ్లు కలెక్ట్ చేసింది. కాగా.. 'రైడ్ 2' ఊహించిన దానికంటే థియేటర్లలో బాగానే నడుస్తోంది. అజయ్ దేవగణ్ కెరీర్‌లో రూ. 200 కోట్ల క్లబ్‌లో చేరిన చిత్రంగా రైడ్ 2 నిలిచింది. గతేడాది నవంబర్‌లో దీపావళికి విడుదలైన 'సింగం ఎగైన్' తర్వాత ఈ మూవీ రికార్డ్ సాధించింది. అయితే 2018లో విడుదలైన 'రైడ్' ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ. 154 కోట్లు వసూలు చేసింది. ఈ మూవీలో వాణి కపూర్ హీరోయిన్‌గా నటించగా.. రితేష్ దేశ్‌ముఖ్, సౌరభ్ శుక్లా ముఖ్య పాత్రల్లో నటించారు.







## చరిత్ర సృష్టించిన లక్నో ప్లేయర్లు..

### ఐపీఎల్‌లో ఇలా జరగడం ఇదే తొలిసారి..!

ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ప్లేయర్లు సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. లీగ్‌లో మునుపెన్నడూ జరగని విధంగా ఈ సీజన్‌లో లక్నోకు చెందిన ముగ్గురు విదేశీ ఆటగాళ్లు 400 పరుగుల మార్కును దాటారు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఓ సీజన్‌లో ఒకే ఫ్రాంచైజీకి చెందిన ముగ్గురు విదేశీ ఆటగాళ్లు 400 పరుగుల మార్కును దాటడం ఇదే మొదటిసారి. నిన్న (మే 19) సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో బ్యాటింగ్ త్రయం ఎయిడెన్ మార్క్రమ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ ఈ ఘనత సాధించింది. సీజన్ ప్రారంభం నుంచి భీకర ఫామ్‌లో ఉన్న ఈ ముగ్గురు సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ సత్తా చాటారు. ఈ మ్యాచ్ టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో.. మార్ష్ (61), మార్క్రమ్ (61), పూరన్ (45) సత్తా చాటడంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌కు ముందే పూరన్ 400 పరుగులు పూర్తి చేయగా.. మార్క్రమ్, మార్ష్ ఈ మ్యాచ్‌లో 400 పరుగుల మైలురాయిని తాకారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన పూరన్ నాలుగు అర్ధ సెంచరీల సాయంతో 455 పరుగులు చేయగా.. మార్ష్ 11 మ్యాచ్‌ల్లో ఐదు అర్ధ సెంచరీల సాయంతో 443 పరుగులు.. మార్క్రమ్ 12 మ్యాచ్‌ల్లో ఐదు అర్ధ సెంచరీల సాయంతో 409 పరుగులు చేశారు. ఈ సీజన్ లీడింగ్ రన్ స్కోరర్ల జాబితాలో పూరన్ 9, మార్ష్ 10, మార్క్రమ్ 12 స్థానాల్లో ఉన్నారు.

ఈ సీజన్‌లో ముగ్గురు విదేశీ బ్యాటర్లు అత్యుత్తమ ఫామ్‌లో ఉన్నా లక్నో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోవడం సోచనీయం. నిన్న సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పూరన్, మార్ష్, మార్క్రమ్ సత్తా చాటినా లక్నో గెలవలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ఓటమితో లక్నో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో లక్నో తరఫున ఈ ముగ్గురు మినహా బ్యాటింగ్‌లో ఎవ్వరూ రాణించలేదు. అడపాదడపా బదోని బ్యాట్‌కు పని చెప్పాడు. మిడిలార్డర్‌లో పంత్ ఘోరంగా విఫలం కావడం.. సరైన ఫినిషర్ లేకపోవడం ఈ సీజన్‌లో లక్నో కొంపముంచాయి. బౌలింగ్‌లో ఆవేశ్ ఖాన్, దిగ్వేశ్ రాఠీ పర్వాలేదనిపించినా వీరికి సహకరించే బౌలర్లే కరువయ్యారు. రవి బిష్ణోయ్ ఈ సీజన్‌లో దారుణంగా విఫలమయ్యాడు. పేసర్ ఆకాశ్‌దీప్ తేలిపోయాడు. మరో పేసర్ ప్రిన్స్ యాదవ్ అవకాశాలు ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. సీజన్ ప్రారంభ మ్యాచ్‌లకంతా దూరంగా ఉండిన మయాంక్ యాదవ్ రెండు మ్యాచ్‌లు ఆడి తిరిగి గాయపడ్డాడు. వీటన్నిటికి మించి రిషబ్ కెప్టెన్సీలో లోపాలు ఈ సీజన్‌లో లక్నో ఖేల్ ఖతం చేశాయి. మార్క్రమ్, మార్ష్, పూరన్ ఫామ్ మినహా ఈ సీజన్‌లో లక్నో గురించి చెప్పుకోవడానికి ఏమీ లేదు. ఈ సీజన్‌లో లక్నోకు మరో రెండు లీగ్ మ్యాచ్‌లు (మే 22న గుజరాత్‌తో, మే 27న ఆర్సీబీతో) మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌ల్లోనైనా గెలిచి పరువు కాపాడుకోవడం తప్ప లక్నో చేయగలిగిందేమీ లేదు.

## వైభవ్ వీర విహారం..

### సీఎస్‌కేపై రాజస్తాన్ ఘన విజయం




ఐపీఎల్ 2025 సీజన్‌ను రాజస్తాన్ ఘన విజయంతో ముగించింది. మంగళవారం అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన నామమాత్రపు మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో రాజస్తాన్ రాయల్స్ ఘన విజయం సాధించింది. 188 పరుగుల భారీ లక్ష్యాన్ని రాజస్తాన్ కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 17.1 ఓవర్లలో ఛేదించింది. రాజస్తాన్ బ్యాటర్లలో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 57) టాప్ స్కోరర్‌గా నిలవగా.. సంజూ శాంసన్ (41), ధ్రువ్ జురెల్ (31 నాటౌట్), జైశ్వాల్ (36) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. సీఎస్‌కే బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్ రెండు వికెట్లు పడగొట్టగా.. కాంబోజ్, నూర్ అహ్మద్ తలా వికెట్ సాధించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. సీఎస్‌కే బ్యాటర్లలో ఆయూష్ మాత్రే (43), డెవాల్డ్ బ్రెవిస్ (42), శివమ్ దూబే (39) రాణించారు. రాజస్తాన్ బౌలర్లలో ఆకాష్ మధ్వాల్, యుధ్వీర్ సింగ్ చరక్ తలా మూడు వికెట్లు పడగొట్టగా.. దేశ్‌పాండే, హసరంగా తలా వికెట్ సాధించారు. కాగా ఇరు జట్లు కూడా ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నిష్క్రమించాయి.



## ముంబై ఇండియన్స్‌లోకి బెయిర్‌స్టో.. మరో ఇద్దరు కూడా..!

జాతీయ జట్టు విధుల కారణంగా ప్లే ఆఫ్స్‌కు దూరం కానున్న ర్యాన్ రికెల్టన్ (సౌతాఫ్రికా), కార్బిన్ బాష్ (సౌతాఫ్రికా), విల్ జాక్స్ (ఇంగ్లండ్) స్థానాలను ముంబై ఇండియన్స్ మరో ముగ్గురితో భర్తీ చేసుకుంది. విల్ జాక్స్‌కు ప్రత్యామ్నాయంగా జానీ బెయిర్‌స్టో (ఇంగ్లండ్), ర్యాన్ రికెల్టన్‌కు ప్రత్యామ్నాయంగా రిచర్డ్ గ్లీసన్ (ఇంగ్లండ్), కార్బిన్ బాష్‌కు ప్రత్యామ్నాయంగా చరిత్ అసలంకను (శ్రీలంక) జట్టులోకి తీసుకుంది. వీరు ముగ్గురు ఒకవేళ ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే అందుబాటులో ఉంటారు. లీగ్ చివరి మ్యాచ్ వరకు జాక్స్, రికెల్టన్, బాష్ అందుబాటులో ఉంటారు. బెయిర్‌స్టోను ముంబై యాజమాన్యం రూ.5.25 కోట్లకు సొంతం చేసుకుంది. గ్లీసన్‌ను రూ. కోటికి, అసలంకను రూ. 75 లక్షలకు దక్కించుకుంది. ఇదిలా ఉంటే, ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటికే మూడు ప్లే ఆఫ్స్ బెర్త్‌లు (గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్) ఖరారయ్యాయి. మిగిలిన ఏకైక బెర్త్ కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఇరు జట్లు తలో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్నా, వీరి ప్లే ఆఫ్స్ భవితవ్యం మే 21న జరిగే మ్యాచ్‌తో దాదాపుగా డిసైడైపోతుంది. ఆ రోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ, ముంబై తలపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో ముంబై గెలిస్తే ఇంకో మ్యాచ్‌తో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంటుంది. ఒకవేళ ఆ మ్యాచ్‌లో ఢిల్లీ గెలిచినా ప్లే ఆఫ్స్ బెర్త్ అప్పుడే ఖరారు కాదు. ఆ జట్టు తమ చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్‌పై (మే 24) కూడా గెలిస్తేనే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారవుతుంది. ఒకవేళ ఢిల్లీ.. ముంబైపై గెలిచి, పంజాబ్ చేతిలో ఓడినా ప్లే ఆఫ్స్ బెర్త్‌పై సందిగ్ధత కొనసాగుతుంది. మే 26న జరిగే మ్యాచ్‌లో పంజాబ్‌పై గెలిస్తే ముంబై ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది. ఒకవేళ ముంబై ఆ మ్యాచ్‌లో కూడా ఓడితే లీగ్ నుంచి నిష్క్రమిస్తుంది. కాగా, నిన్నటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ చేతిలో ఓటమితో లక్నో సూపర్ జెయింట్స్ కూడా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో ఇదివరకే సీఎస్‌కే, రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, కేకేఆర్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించిన గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్ లీగ్ దశలో తలో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా..



ఈ మ్యాచ్‌ల్లో జయాపజాలు టాప్ 2 బెర్త్‌లను డిసైడ్ చేస్తాయి. లీగ్ మ్యాచ్‌లు పూర్తయ్యే సరికి టాప్ 2 పోజిషన్స్‌లో ఉండే జట్లకు ప్లే ఆఫ్స్‌లో ఓ మ్యాచ్ ఓడినా మరో అవకాశం ఉంటుంది. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్లకు ఆ అవకాశం ఉండదు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడే జట్టు లీగ్ నుంచి నిష్క్రమిస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com